# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 24, జూన్ 2026 16 పేజీలు




## ఎస్ఐఆర్‌ను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద | 25 నుంచి వచ్చే నెల 24 వరకు బీఎల్వోల ఇంటింటి సర్వే

16లో

# రేపటి నుండి సర్ ప్రక్రియ

- ఈనెల 25 నుండి జూలై 24 వరకు ఇంటింటికి బిఎల్ఓలు
- ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణపై ప్రతి ఒక్కరి ఆసక్తి
- నిర్లక్ష్యంగా ఉంటే ఓటు గల్లంతు సర్‌పై రాజకీయ నాయకులు ఆందోళన

ప్రభాతవార్త ప్రతినిధి ,వరంగల్ :

జిల్లాలో రేపటినుండి వచ్చేనెల 24వ తేదీ వరకు సర్ ప్రక్రియ కొనసాగనుంది. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం పై పలు రాజకీయ పార్టీల నాయకులతో పాటు సామాన్య ఓటర్లలోను ఉత్కంఠ నెలకొంది. ఓటర్ల జాబితా నుండి ఓటర్లు తొలగిపోకుండా రాజకీయ నాయకులు అప్రమత్తమవుతున్నారు. మరోవైపు ఈ ప్రక్రియపై ప్రజల్లో పూర్తిస్థాయిన అవగాహన లేకపోవడం వలన ఆందోళన కలిగిస్తుంది. భారత రాజ్యాంగం భారత ఎన్నికల సంఘం చేపట్టిన ఈ కార్యక్రమానికి సంబంధించి క్షేత్రస్థాయిలో ప్రచారం పెద్దగా లేకపోవడంతో అనేకమంది ఓటర్లు భయాందోళనకు గురవుతున్నారు. 2002 ప్రాతిపదికన ఓటర్ జాబితాలను ఆధారంగా తీసుకొని

2లో






- అస్తవ్యస్థంగా రైతు వేధిక
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు
- పక్క మండలానికి రైతన్నల పరుగులు
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న రైతన్నలు

## రాష్ట్రమంతా సీడ్ మేళా..

16లో

# పలిమెలలో నో మేళా!

పలిమెల,జూన్ 23,ప్రభాత వార్త:

రాష్ట్రవ్యాప్తంగా వానాకాలం పంటల సాగు కోసం ప్రభుత్వం అట్టహాసంగా సీడ్ మేళాలను నిర్వహిస్తుంటే, పలిమెల మండలంలో మాత్రం రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. మండలంలో ఎలాంటి సీడ్ మేళా నిర్వహించకపోవడంతో రైతన్నలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విత్తనాల పంపిణీకి అత్యంత కీలకమైన రైతు వేదిక వ్యవస్థ పలిమెలలో కనీస స్థాయిలో



## గోపాల్‌పూర్ ఊరచెరువు అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్, జీడబ్ల్యూఎంసీ ప్రత్యేక అధికారి చాహత్ బాజ్‌పాయి

8లో

## రాయపర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆర్వో ప్లాంట్ నిర్లక్ష్యం



8లో

# రేపటి నుండి సర్ ప్రక్రియ ప్రారంభం

**(మొదటి పేజీ తరువాయి)**

సమగ్ర సవరణ చేపట్టనున్నారు....ప్రతి పౌరునికి అతిముఖ్యమైన ఓటు హక్కుని కాపాడుకోవాల్సిన పరిస్థితులు ఎదురవుతున్నాయి. ఓటరు కాస్త నిరక్ష ్యం చేస్తే.. ఓటు గల్లంతయ్యే ప్రమాదం ఉందని ఖిసర్ఖి హెచ్చరిస్తోంది. ఇప్పటివరకు ఎన్నిసార్లు ఎన్నికల్లో పాల్గొన్నా.. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ సందర్భంగా విధిగా ఎన్యూమరేషన్ ఫారం పూర్తి చేయాలి. సకాలంలో ఆ ఫారాలు ఇచ్చిన వారి ఓట్లు మాత్రమే భద్రంగా ఉంటాయి. లేదంటే ఓటు హక్కును కోల్పోయే ప్రమాదం ఉం దని తెలుస్తోంది. దేశ వ్యాప్తంగా తప్పులు లేని ఓటరు జాబితా రూపకల్పన పేరుతో ఎన్నికల సం ఘం రంగంలోకి దిగిన విషయం తెలిసిందే. ఇం దులో ఓటర్ల జాబితా సమగ్ర ప్రత్యేక సవరణ (సర్) మ్యాపింగ్ ప్రక్రియ కీలకంగా మారింది. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్రసవరణ కార్యక్రమంపై రాజకీయ పార్టీలతో పాటు సామాన్య ఓటర్లలోనూ ఉత్కంఠ నెలకొంది. ఒక వైపు రాజకీయ పార్టీలు తమ ఓటర్లు జాబితా నుం చి తొలగిపోకుండా అప్రమత్తమవుతుండగా, మరో వైపు ఈ ప్రక్రియపై ప్రజల్లో సరైన అవగాహన లేక పోవడం ఆందోళన కలిగిస్తోంది. భారత ఎన్నికల సంఘం చేపట్టిన ఈ కార్యక్రమానికి సంబంధించి క్షేత్రస్థాయిలో ప్రచారం పరిమితంగానే ఉండటం తో, అనేక మంది ఓటర్లు నిరక్ష ్యం చేస్తే ఓటరు జాబితాలో పేర్లు కోల్పోయే ప్రమాదం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. 2002 ప్రాతిపదిక ఓటరు జాబితాలను ఆధారంగా తీసుకుని సమగ్ర సవరణ చేపట్టనున్నారు. ఓటరు జాబితా రూపకల్పన, కొత్త ఓటర్ల నమోదు, వివరాల సవరణ కోసం ఎన్నికల సంఘం ప్రత్యేక కార్యచరణ రూపొందించింది జూన్ 25 నుంచి జూలై 24 వరకు బూత్ స్థాయి అధికారులు ఇంటింటికి వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేసి నింపి వివరాలను తిరిగి సేకరిస్తారు. ఈనెల 25 నుండి జూలై 24 వరకు బిఎల్వోలు ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలను సేకరిస్తారు ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా యంత్రాంగం దీనికి సంబంధించిన షెడ్యూల్ను సిద్ధం చేసింది ప్రతి ఓటరుకు ఎన్నిమరేషన్ ఫారం రెండును రెండు పేపర్లలో అందజేస్తారు ఫారం ఎలా నింపాలో బిఎల్ఓ లు వివరించి నింపిన సారాన్ని తిరిగి స్వీకరిస్తారు రెండు పేపర్లలో ఒకదాన్ని బిఎల్ఓ తీసుకొని మరో దాన్ని రసీదుగా ఓటరుకు అందజేస్తారు. బిఎల్ఓ వెళ్లిన సమయంలో ఇంటికి తాళం వేసి ఉంటే సారాన్ని అక్కడే ఉంచుతారు .అనంతరం మూడుసార్లు వరకు తిరిగి సందర్శించి నింపిన ఫారాన్ని స్వీకరిస్తారు .అవసరమైతే సారాన్ని ఆన్లైన్లో డౌన్లోడ్ చేసుకొని నింపి అప్లోడ్ చేయడంతో పాటు బిఎల్ఓ కు కూడా అందజేయవచ్చు.

**ఓటర్ల తొలగింపుపైనా చర్చ...**

సర్ ప్రక్రియలో భాగంగా చనిపోయిన వారు, ఒకటి కంటే ఎక్కువ చోట్ల ఓటు ఉన్న వారు, అడ్రస్ మారిన వారు లేదా గుర్తిం చలేని ఓటర్ల పేర్లను జాబితా నుంచి తొలగించనున్నారు. అయితే ఈ ప్రక్రియలో పొర పాట్లు జరిగితే అర్హులైన బ్రతికి ఉన్న ఓటర్ల పేర్లు కూడా తొలగిపోయే అవకాశం ఉందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత జాబితాలో కనీసం 10 శాతం వరకు ఓట్లపై ప్రభావం పడే అవకాశం ఉందని కొందరు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం జిల్లాలో సుమారు 12,43,000 మంది ఓటర్లు ఉన్నట్లు అధికారిక గణాంకాలు చెబుతున్నాయి. అందువల్ల ప్రతి ఓటరు తమ వివరాలు సక్రమంగా నమోదు అయ్యాయో లేదో నిర్ధారించుకోవాలని ఎన్ని కల అధికారులు సూచిస్తున్నారు.

**ఫారం2 నింపడం సవాలే**

సర్ కార్యక్రమంలో ప్రతి ఓటరు తప్పని సరిగా ఎన్యూమరేషన్ ఫారం2ను పూరించి సమర్పించాల్సి ఉంటుంది. అయితే గ్రామీణ ప్రాంతాల్లో నిరక్షరాస్యులు, కూలీ పనులకు వెళ్లే కార్మికులు, వృద్ధులకు ఈ ప్రక్రియ కొంత ఇబ్బందిగా మారే అవకాశం ఉంది. సమయా నికి ఫారం అందకపోవడం, సరైన సమా చారం నింపకపోవడం లేదా బీఎల్వోను సం ప్రదించకపోవడం వల్ల అర్హులైన ఓటర్ల పేర్లు కూడా జాబితా నుంచి తప్పిపోయే ప్రమాదం ఉందనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**మ్యాపింగ్ పూర్తికాకపోతే ఇబ్బందులు**

ప్రతి ఓటర్ వివరాలు మ్యాపింగ్ కావాల్సి ఉంటుంది. మ్యాపింగ్ పూర్తికాని వారు సంబంధిత బిఎల్ఓ ను సంప్రదించి తమ వివరాలను నమోదు చేయించుకోవాలి. అనంతరం బి ఎల్ వో ఇచ్చే పారాన్ని పూర్తిగా నింపి తిరిగి సమర్పించాలి. ప్రస్తుతం జిల్లాలో 12,43,000 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో ఇప్పటివరకు దాదాపు 70 నుండి 76!! వరకే మ్యాపింగ్ పూర్తయింది .ఇంకా మ్యాపింగ్ కావలసినవారు చాలామంది ఉన్నారు. దాని కొరకు ప్రత్యేక నిర్వహించే అవకాశం ఉన్నది.

## నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడులు

**మరిపెడ, జూన్23, ప్రభాతవార్త:**



రైతులు నాణ్యమైన విత్తనాలు ఉపయోగించి అధిక దిగుబడులు సాదించాలని మరిపెడ మున్సిపల్ చైర్పర్సన్ ప్రగతిశ్రీపాల్రెడ్డి సూచించారు. మంగళవారం మండలంలోని గిరిపురం రైతువేధికలో ఏర్పాటు చేసిన విత్తనమేళ విక్రయ కేంద్రాన్ని ప్రారంభించారు. ప్రభుత్వం అందిస్తున్న సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ శ్రీదేవి, ఏవో వీరాసింగ్, వైస్చైర్మన్ కాలం సునితరవీందర్రెడ్డి, గిరిపురం సర్పంచ్ నీలాసైదులు, ఫర్టిలైజర్ డీలర్ల సంఘం అధ్యక్షుడు కాలం శ్రీనివాస్ రెడ్డి, సురేందర్, కృష్ణమూర్తి, హరీష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవిల్లో ప్రభుత్వ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలి

**మరిపెడ, జూన్23, ప్రభాతవార్త:**

కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల విద్యార్థినిలు ప్రభుత్వం అందజేస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఫలితాలు సాదించాలని జిల్లా జీఈసీఓ యద్దనపూడి గాయత్రి తెలిపారు. మంగళవారం మండలంలోని గుండెపూడి కేజీబీవి పాఠశాలను ఆకస్మికంగా తనిఖి చేశారు. ఈ సందర్భంగా తరగతి గదులు, మరుగుదొడ్లు, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. ఆరవ తరగతిలో కొత్తగా చేరిన విద్యార్థినిలకు చెలిమి కార్యక్రమాలు, ఐఎఫ్బీ ప్రత్యక్ష బోధన, ఖాన్ అకాడమి అభ్యాసం, సైన్స్ల్యాబ్, గ్రంథాలయం, క్రీడలు వంటి సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తుందని విద్యార్థినిలు సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అదిరోహించాలన్నారు. అనంతరం సీఆర్టీలతో సమావేశమై పాఠశాలలో ప్రణాళికబద్ధంగా బోధన సాగించాలని, పిరియడ్ ప్లాన్లు సిద్ధం చేసుకొని ఉత్తమ ఫలితాలు సాదించేలా బోధన నిర్వహించాలన్నారు. నూతన అడ్మిషన్లు పూర్తిచేసి విద్యార్థులను ఎఫ్ఆర్ఎస్లో నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ చాందిని, సీఆర్టీలు పాల్గొన్నారు.

## విద్యాదాఘాతంతో దుక్కిటెద్దు మృతి

**మరిపెడ, జూన్23, ప్రభాతవార్త:**



మండలంలోని వెంకట్యతండా శివారులో విద్యాదాఘాతానికి గురై దుక్కిటెద్దు మృతిచెందిన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. బాధిత రైతు బానోత్ హచ్చు తెలిపిన వివరాల ప్రకారం తన దుక్కిటెద్దు ఉదయం మేత కోసం తండా శివారుకు వెళ్లగా ఇటీవల వీచిన ఈదురుగాలుల కారణంగా 11కేవి విద్యుత్ తీగెలు తెగిపడి ట్రాన్స్ఫార్మర్ సమీపంలో నేలపై పడిపోయాయి. గడ్డిమేస్తున్న ఎద్దుకు ప్రమాదవశాత్తు తీగెలు తగులడంతో విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతిచెందింది. వ్యవసాయం పైనే ఆధారపడి జీవిస్తున్న తనకు రూ. 75వేలు విలువ చేసే దుక్కిటెద్దు మృతిచెందడంతో తీవ్ర నష్టం వాటిల్లిందని రైతు బానోత్ హచ్చు ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రభుత్వం తనకు తక్షణ ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. సంఘటనా స్థలానికి పశువైద్యాధికారి డాక్టర్ మనోహర్ కృష్ణకుమార్ చేరుకొని పంచనామా నిర్వహించారు.

## ఘనంగా పండిట్ శ్యామా ప్రసాద్ ముఖర్జీకి నివాళులు

**మహబూబాబాద్ టౌన్, జూన్23, ప్రభాతవార్త:**

భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు విద్యావేత్త, భారత సమైక్యత కోసం తన ప్రాణాలను అర్పించిన డాక్టర్ పండిట్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ అమరత్వం సందర్భంగా మంగళవారం జిల్లా బీజేపీ కార్యాలయంలో ఘనంగా నివాళులు అర్పించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు వల్లభు వెంకటేశ్వర్లు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండిట్ శ్యామా ప్రసాద్ దేశభక్తి, త్యాగం, సమైక్యత పట్ల చూపిన అంకితభావాన్ని స్మరించుకున్నారు. దేశ సమగ్రత కోసం ఆయన చేసిన పోరాటం, జాతీయవాద సిద్ధాంతాలు నేటి యువతకు స్ఫూర్తిదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు చీకటి మహేష్, మదన్ నాయక్, దార ఇందుభారతి, పట్టణ నాయకులు సీతారంనాయక్, రాధాపటేల్, బాలునాయక్, రవియాదవ్, యశ్వంత్, సంతోష్నాయక్, చంద్రశేఖర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద మృతి కేసుకు ఫుల్స్టాప్

### హత్య ఆరోపణలకు ఆధారాలు లేవని తేల్చిన పోలీసులు

### క్రైం నం.337@2025 కేసు అధికారికంగా క్లోజ్.

**గీసుగొండ, జూన్ 23 ప్రభాతవార్త.**



గోర్రెకుంట గ్రామానికి చెందిన ల్యాదెల్ల రాజు !! లవ్ రాజు అనుమానాస్పద మృతి కేసులో జరిగిన సమగ్ర శాస్త్రీయ దర్యాప్తు అనంతరం, ఇది హత్య కాదని, ఆకస్మిక గుండె ఆగిపోవడం వల్ల జరిగిన సహజ మరణమని పోలీసులు తుది నిర్ధారణకు వచ్చారు. హత్య ఆరోపణలకు సంబంధించి ఎటువంటి ఆధారాలు లభించలేదని స్పష్టం చేస్తూ క్రైం నం. 337/2025 కేసును అధికారికంగా మూసివేశారు. ఈ ఘటనపై గీసుగొండ పోలీస్ స్టేషన్లో నమోదు అయిన కేసును వరంగల్ పోలీస్ కమీషనరేట్ ఆదేశాల మేరకు పరకాల డివిజన్ ఏసీపీ సి. హెచ్ సతీష్ బాబును ప్రత్యేక దర్యాప్తు అధికారి (ఎస్ఐఒ)గా నియమించి అన్ని కోణాల్లో లోతైన విచారణ చేపట్టారు. సంఘటనా స్థల పరిశీలన, పంచనామా, శవ పరీక్ష, క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్, వేలిముద్రల పరిశీలన, సీసీటీవీ ఫుటేజీలు, కాల్ డేటా రికార్డులు, వాట్సాప్ డేటా విశ్లేషణతో పాటు అనుమానితుల విచారణ వరకు సమగ్రంగా పరిశీలించారు. ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ (ఎఫ్ఎస్ఎల్), హిస్టోపాథాలజీ నివేదికలు, కాకతీయ వైద్య కళాశాల ఫోరెన్సిక్ విభాగం తుది అభిప్రాయాల ప్రకారం మృతదేహంపై ఎటువంటి ప్రాణాంతక గాయాలు లేదా విషపదార్థాల ఆనవాళ్లు లేవని స్పష్టమైంది. మృతదేహంపై కనిపించిన గుర్తులు మరణానంతర మార్పులు, చీమల కాట్లు, తుమ్మ చెట్టు ముల్లుల వల్ల ఏర్పడ్డవేనని వైద్య నిపుణులు నిర్ధారించారు. హిస్టోపాథాలజీ నివేదికల ఆధారంగా ఆకస్మిక గుండె ఆగిపోవడమే మరణానికి కారణమని తుది వైద్య నిర్ధారణ వెల్లడైంది. మృతుడి కుటుంబ సభ్యులు వ్యక్తం చేసిన అనుమానాలను కూడా ప్రత్యేకంగా పరిశీలించిన పోలీసులు, అన్ని కోణాల్లో శాస్త్రీయ ఆధారాలతో దర్యాప్తు జరిపారు. అయితే హత్య లేదా ఇతర నేరపూరిత చర్యలకు సంబంధించిన ఆధారాలు ఏమాత్రం లభించలేదని అధికారులు స్పష్టం చేశారు. అన్ని శాస్త్రీయ నివేదికలు, సాక్షుల వాంగ్మూలాలు సమగ్రంగా పరిశీలించిన అనంతరం ఈ ఘటనను "సహజ మరణం"గా నిర్ధారిస్తూ కేసును క్లోజ్ చేసినట్లు పోలీసులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక దర్యాప్తు అధికారి ఏసీపీ సి. హెచ్ సతీష్ బాబు, మామునూరు ఏసీపీ వెంకటేశ్, గీసుగొండ ఇన్స్పెక్టర్ విశ్వేశ్వర్, గీసుకొండ ఎమ్మార్వో మహమ్మద్ రియాజుద్దీన్, ఎస్ఐలు అనిల్ కుమార్, కుమార్తో పాటు గీసుగొండ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# గురిజాలలో సీడ్ మేళా కార్యక్రమంను ఎమ్మెల్యే

నర్సంపేట, జూన్ 23, ప్రభాతవార్త

గురిజాల రైతు వేదికలో మంగళవారం సీడ్ మేళా కార్యక్రమంను ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి, జిల్లా కలెక్టర్ సత్యశారదలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం సూచించిన వరి విత్తన రకాలు మాత్రమే సాగు చేయాలన్నారు. పంటల ఎంపిక చేసుకునేటప్పుడు వర్షాన్ని బట్టి మధ్యకాలిక, స్వల్పకాలిక రాకాలని ఎన్నుకోవాలన్నారు. వర్షం లేని పరిస్థితిలో పప్పుదినుసుల్ని సాగు చేయాలని, యూరియాను సిఫార్సు చేయబడిన మోతాదు ఎక్కువ దఫాలుగా వాడాలన్నారు. నేనో యూరేని రెండో దఫానుండి తప్పక వదలి అని రైతులను కోరారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా యంత్రం ఎల్నినో ఎదురుకోవటానికి పక్క ప్రాణాళిక సిద్ధం చేసింది అని తెలియజేశారు. రైతులు అంతట పంటలు వేయాలని, తక్కువ నీరు అవసరం



ఉన్న పంటలను వేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో వరంగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు పాలాయి శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ అధికారిణి వరంగల్ విజయ నిర్మల, డీహెచ్‌వో శ్రీనివాస్, ఏడీఏ శ్రీనివాస్, హెచ్ఓ నర్సంపేట జ్యోతి, వ్యవసాయ అధికారి కృష్ణకుమార్, నర్సంచ్‌లు గురిజాల చెంద్‌రావు, చిన్న గురిజాల కమలాకర్, జీజీఆర్పల్లి బుస నర్సయ్య, గుంటూరుపల్లి రజిత, వ్యవసాయ విస్తరణాధికారులు అశోక్, సింధు సంధ్య, త్రివేణి, అబిద్ హుస్సేన్, రైతులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### అనుమతిలేని నిర్మాణాన్ని పరిశీలించిన కమీషనర్ -వార్త కథనానికి స్పందన



నర్సంపేట, జూన్ 23, ప్రభాతవార్త

పట్టణంలోని వరంగల్ రోడ్డులో జనని ఆసుపత్రి యజమాని ఇంటిపై కడుతున్న అనుమతి లేని భవన నిర్మాణాన్ని మున్సిపల్ కమీషనర్ కాటం భాస్కర్ మంగళవారం పరిశీలించారు. వార్త పత్రికలో కమీషనర్ సర్ జర దేకో అనే శీర్షికతో వచ్చిన కథనానికి స్పందించిన కమీషనర్ సిబ్బందితో కలిసి పరిశీలించారు. కమీషనర్ మాట్లాడుతూ జనని ఆసుపత్రి భవన నిర్మాణ సముదాయంలో జీప్లస్ వన్‌కు మాత్రమే అనుమతులు ఉన్నాయని మూడవ అంతస్తుకు ఎలాంటి అనుమతులు లేవని తెలిపారు. భవన నిర్మాణంపై ఫిర్యాదు రావడం వల్ల ఇప్పటికే నోటీసు జారి చేశామని తెలిపారు. మరోసారి నోటీసు ఇచ్చి ఇంటి యజమాని స్పందించకుంటే తగిన చర్యలు చేపడుతామని అన్నారు. కమీషనర్‌తో పాటు టిపిఎస్ సంధ్య సిబ్బంది ఉన్నారు.

### తిరుమల వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న చైర్మన్



నర్సంపేట, జూన్ 23, ప్రభాతవార్త

తిరుమలలో శ్రీవారిని నర్సంపేట మున్సిపల్ చైర్‌పర్సన్ పెండెం లక్ష్మీరామానంద్ సోమవారం దర్శించుకున్నారు. కుటుంబ సమేతంగా కలియుగ దైవం శ్రీ తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న అనంతరం నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులతో నర్సంపేట మున్సిపాలిటీ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకోవడం జరిగిందని అన్నారు.

### ఎమ్మెల్యే దొంతిని కలిసిన సర్పంచుల ఫోరమ్ మండల కమిటీ



చెన్నారావుపేట, జూన్ 23, ప్రభాతవార్త

చెన్నారావుపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షుడు చెరువు కొమ్ము తండా సర్పంచ్ భూక్యా మైబు సింగ్ రాథోడ్ ఆధ్వర్యంలో మంగళవారం క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి సర్పంచ్ ఫోరమ్ మండల అధ్యక్షుడు మైబు సింగ్ రాథోడ్‌ని శాలువతో సన్మానించి కమిటీ కి శుభాకాంక్షలు తెలిపారు.. ఈ సందర్భంగా ఫోరమ్ అధ్యక్షుడు మైబు సింగ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆశీర్వదంతో సర్పంచుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సిద్దన రమేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి వెంకట్ రెడ్డి, జిల్లా కార్యదర్శి కంది కృష్ణ చైతన్య రెడ్డి, మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు అమీరొద్దీన్, సర్పంచుల ఫోరమ్ ఉపాధ్యక్షులు మైదాం రాకేష్, ప్రధాన కార్యదర్శి కుసుమ సతీష్, మహేందర్, పురం రాంబాబు, ఫోరమ్ కార్యవర్గ సభ్యులు కనకమల్లు బాలునాయక్ తదితరులు పాల్గొన్నారు.

### రైతులు నాణ్యమైన విత్తనాలను ఎంచుకొని సాగు చేయాలి



నల్లబెల్లి, జూన్ 23, ప్రభాతవార్త

రైతులు వ్యవసాయ సాగులో పేరుగాంచిన కంపెనీలకు సంబంధించిన నాణ్యమైన విత్తనాలను ఎంచుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల సూచించారు. మండల కేంద్రంలోని మంగళవారం రైతు వేదిక భవనంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన విత్తన మేళ కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి బన్న రజిత అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా వ్యవసాయ అధికారి ముందుగా విత్తన మేళ స్టాళ్లను సందర్శించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కందులు, పెసర్ల, తోపాటు వరి ధాన్యం నోటిఫైడ్ రకాలు అయినటువంటి కేఎన్ఎమ్ 1638, జైశ్రీరామ్, ఆర్ ఎన్ ఆర్, 15048 విత్తనాలు కొనుగోలు చేయాలని అన్నదాతలకు సూచించడం జరిగిందన్నారు, వ్యవసాయ సాగులో రసాయన ఎరువులను వాడడం తగ్గించి వ్యవసాయ శాఖ సూచన మేరకే అన్నదాతలు ఎరువులను వాడాలని ఆమె అవగాహన కల్పించారు. న్యానో ఎరువులు వాడడం ద్వారా భూసారం దెబ్బతినదని అదేవిధంగా రైతన్నకు ఆర్థిక భారం పడదని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు, సీడ్ కంపెనీ డీలర్స్, తదితరులు పాల్గొన్నారు.

### ఎరువుల దుకాణాల ఆకస్మిక తనిఖీ

నల్లబెల్లి, జూన్ 23, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని మంగళవారం స్థానిక తాసిల్దార్ ముప్పు కృష్ణతో పాటు మండల వ్యవసాయ అధికారి బన్న రజిత ఎరువుల దుకాణాలలో ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ముందుగా రికార్డులు పరిశీలించి స్టాక్ రిజిస్టర్ పై అడిగి తెలుసుకున్నారు. గోదాము తో పాటు దుకాణాలలో ఉన్నటువంటి ఎరువులు నిలువలు విక్రయ రికార్డులు పారదర్శకంగా ఉండాలని వారు షాపు యజమానులను ఆదేశించారు, ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులు విక్రయించాలని అధిక ధరలకు విక్రయిస్తే షాపు యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎరువుల విక్రయాలు( పంపిణీ) జరిగేలా చూడాలని నిలువలు పంపిణీ వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని వారు పేర్కొన్నారు. వీరి వెంట వ్యవసాయ విస్తరణ అధికారులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### రైతులు సన్నవడ్లను విత్తుకోవాలి



దుగ్గొండి, జూన్ 23, ప్రభాతవార్త

రైతులు ప్రభుత్వం సూచించిన ఏడు రకాల సన్నవడ్లను విత్తుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి నిర్మాళ అన్నారు. మండల కేంద్రం రైతు వేదికలో మంగళవారం విత్తన మేళ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణం వర్ష సూచన తక్కువ ఉన్నందున రైతులు పొడి దుక్కులలో పత్తిపెట్టే పద్ధతి మానుకోవాలన్నారు. రైతులు పెసర, కంది పప్పుల పంటలు సాగు చేసుకోవాలన్నారు. యూరియా కోసం ఎవరు అధైర్య పడొద్దన్నారు. అందుబాటులో ఉన్నాయన్నారు. రైతులు వేదికల్లో విత్తన కొనుగోలు చేసుకోవాలన్నారు. విత్తనాలు విత్తే ముందు విత్తనశుద్ధి చేసి విత్తితే మేలైన పంటలు వస్తాయన్నారు. రైతులకు విత్తనాలపై వివరించారు. నేటి నుండి శనివారం వరకు మల్లంపల్లి, లక్ష్మీపురం రైతు వేదికల్లో జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి గాజు శ్యామ్, ఏఈవోలు హనుమంతు, విజయ్‌నాయక్, రైతులు పాల్గొన్నారు.

### నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్‌గా తోకల శ్రీనివాస్‌రెడ్డి

నర్సంపేట, జూన్ 23, ప్రభాతవార్త



నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్‌గా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దుగ్గొండి మండలం చాపలబండ గ్రామానికి చెందిన తోకల శ్రీనివాస్ రెడ్డిని నియమిస్తున్నట్టు నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు పెద్దలు దొంతి మాధవరెడ్డి తెలిపారు. అనంతరం తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకంతో నేను కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను గుర్తించిన మన ప్రియతమ నాయకులు ఎమ్మెల్యే దొంతిమాధవరెడ్డి నాకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ గా అవకాశం కల్పించడం సంతోషకరమని అన్నారు. వారు నాపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులను ఏకతాటిపై నడిపించి కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తానని ధీమా వ్యక్తం చేశారు, నా ఈ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.




# కాటారం మండలంలో ఘనంగా సీడ్ మేళా ప్రారంభం

## రైతువేదికల్లో రైతులకు సన్న రకాల విత్తనాలు, నానో ఎరువుల పంపిణీ

కాటారం, జూన్ 23, ప్రభాతవార్త

కాటారం మండల పరిధిలో ఖరీఫ్ 202627 వ్యవసాయ సీజన్‌కు గాను మంగళవారం సీడ్ మేళా (విత్తన మేళా) ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మండలంలోని కాటారం, రేగులగూడెం, దామరకుంట రైతువేదికలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాటారం సర్పంచ్ పంతకాని సడవలి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పంతకాని తిరుమల సమ్మయ్య,



పిఏసిఎస్ చైర్మన్ తోటపల్లి ప్రశాంత్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి లు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారులు మాట్లాడుతూ.. ప్రస్తుత వానాకాలం (ఖరీఫ్) సీజన్‌లో రైతులు నాణ్యమైన విత్తనాలను ఎంచుకుని అధిక దిగుబడులు సాధించాలనే ఉద్దేశంతోనే ఈ సీడ్ మేళాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండల వ్యవసాయ అధికారిణి పూర్ణిమ, వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులకు అందుబాటులో ఉన్న విత్తన రకాలను వివరించారు. ఈ మేళాలో భాగంగా రైతులకు వరి పంటలో సాగు చేసే 8 రకాల సన్న రకాల విత్తనాలను అందజేశారు. వీటితో పాటు ఆధునిక వ్యవసాయ పద్ధతుల్లో భాగంగా తక్కువ ఖర్చుతో ఎక్కువ ఫలితాన్నిచ్చే నానో యూరియా మరియు నానో డీఏపీ లవణాలను రైతులకు ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ ఫలితాలను సద్వినియోగం చేసుకోండి

## జిల్లా ఇంచార్జ్ మడిపల్లి శ్యామ్ మాదిగ

కాటారం, జూన్ 23, ప్రభాతవార్త



ఎమ్మార్పిస్ కాటారం ఇంచార్జి బెల్లంపల్లి సురేష్ మాదిగ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ముఖ్యఅతిథిగా మడిపల్లి శ్యామ్ మాదిగ హాజరై మాట్లాడుతూ.. గత 30 సంవత్సరాల నుండి ఎస్సీ వర్గీకరణ కోసం ఎన్నో త్యాగాలు చేసి పోరాటాలు చేసి అమరులైన మాదిగ బిడ్డలు మనకు అందించిన ఫలితాలే ఈరోజు ఎస్సీ వర్గీకరణ రూపంలో ఉప కులాలకు అందుబాటులోకి వచ్చాయన్నారు. అందులో భాగంగా మందకృష్ణ మాదిగ గోటు విలేజ్ కార్యక్రమం ద్వారా మాదిగలకు విద్యారంగంలో ముందు వరుసలో ఉంచాలని పిలుపుమేరకు మంగళవారం కాటారం మండల కేంద్రంలో ముఖ్యులతో సమావేశం ఏర్పాటు చేసి గ్రామాల్లో ఉన్న ఎస్సీ ఉపకులాలు వర్గీకరణ ఫలితాలు పొందాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి మడిపల్లి శ్యామ్ మాదిగ, కాటారం ఇంచార్జి బెల్లంపల్లి సురేష్ మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు దోర్నాల రాజేందర్ మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి కేశవరపు నరేష్, ఆత్మూరి బాలరాజు, అద్దూరి కుమారస్వామి, శ్రీధర్, శ్రావణ్, చింతకుంట సదానందం, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ సీజ్

## కేసు నమోదు చేసిన మహదేవ్‌పూర్ పోలీసులు

## తనిఖీల్లో దొరికిపోయిన కుదురుపల్లికి చెందిన డ్రైవర్

## దర్యాప్తు చేస్తున్న ఎస్ఐ సాంబమూర్తి

మహదేవ్‌పూర్, జూన్ 23, ప్రభాతవార్త



మహదేవ్‌పూర్ మండల కేంద్రంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఒక ట్రాక్టర్‌ను పోలీసులు పట్టుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. మహదేవ్‌పూర్ ఎస్ఐ మచ్చ సాంబమూర్తి తమ సిబ్బందితో కలిసి మండల కేంద్రంలో ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో గ్రామంలో అక్రమంగా ఇసుక రవాణా జరుగుతోందని పోలీసులకు నమ్మదగిన సమాచారం అందింది. సమాచారం అందుకున్న వెంటనే అప్రమత్తమైన ఎస్ఐ సాంబమూర్తి సిబ్బందితో కలిసి మహదేవపూర్ పరిధిలో నిఘా పెట్టారు. ఆ సమయంలో ఇసుక లోడ్‌తో వెళ్తున్న ఒక ట్రాక్టర్‌ను అనుమానాస్పదంగా గుర్తించి పోలీసులు దాన్ని అడ్డుకున్నారు. ట్రాక్టర్ డ్రైవర్‌ను విచారించగా, అతని పేరు గోగుల ప్రసాద్ అని, అతను కుదురుపల్లి గ్రామానికి చెందినవాడిగా గుర్తించారు. ట్రాక్టర్‌లో తరలిస్తున్న ఇసుకకు సంబంధించిన అనుమతి పత్రాలు చూపించాలని పోలీసులు కోరగా, డ్రైవర్ ఎలాంటి సరైన పత్రాలను చూపించలేకపోయాడు. ప్రభుత్వ అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా ఇసుకను తరలిస్తున్నట్లు నిర్ధారణ కావడంతో ఎస్ఐ ఆ ఇసుక లోడ్ ట్రాక్టర్‌ను అక్కడికక్కడే సీజ్ చేశారు. అనంతరం ట్రాక్టర్‌ను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ మేరకు డ్రైవర్‌పై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినట్లు మహదేవ్‌పూర్ ఎస్ఐ సాంబమూర్తి తెలిపారు. చట్టవిరుద్ధంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు.

# కోర్టు ధిక్కరణలో నిందితునికి రిమాండ్

చిన్నగూడూరు, జూన్23, ప్రభాతవార్త:

మండలంలోని మంగోలిగూడెం గ్రామానికి చెందిన లునావత్ రమేష్ ఒక కేసు విషయంలో కోర్టు విచారణకు కాకపోవడంతో పాటు పలుమార్లు అవకాశం ఇచ్చినా నిందితుడు గైర్హాజరు కావడంతో తొర్రూరు కోర్టు న్యాయమూర్తి నిందితునికి నాన్‌బెయిల్ వారెంట్ జారీ చేశారు. దీంతో చిన్నగూడూరు ఎస్సై కుశకుమార్ నిందితున్ని అదుపులోకి తీసుకొని కోర్టు ఆదేశాల మేరకు జిల్లాలోని సబ్‌జైల్‌కు తరలించినట్లు తెలిపాడు.



# కాటారం మండలంలో కత్తి పోట్ల కలకలం...!

## పట్టపగలే వ్యక్తిపై దుండగుల దాడి...!?

## గుమ్మళ్లపల్లి శివారులో చోటుచేసుకున్న ఘటన

కాటారం, జూన్ 23, ప్రభాతవార్త



గుర్తుతెలియని దుండగులు పట్టపగలే ఓ యువకుడిపై కత్తులతో దాడి చేశారు. ఈ ఘటన మంగళవారం కాటారం మండలంలో కలకలం రేపింది. స్థానికుల కథనం ప్రకారం.. కాటారం మండలంలోని ఓడిపిలవంచ గ్రామానికి చెందిన చిగురు గణేష్ కాటారం మండల కేంద్రానికి వస్తున్న క్రమంలో గుర్తుతెలియని వ్యక్తులు అటువైపు వచ్చి మాట కలిపారు. ఒక్కసారిగా కత్తులతో దాడికి దిగారు. గణేష్ కేకలు వేయడంతో సమీపంలోని రైతులు అక్కడికి చేరుకున్నారు. వారిని చూసిన దుండగులు అక్కడి నుంచి పరుగెత్తి పారిపోయారు. ఈ దాడిలో గణేష్ ఛాతిపై తీవ్ర గాయమైంది. స్థానికులు 108 వాహనంలో భూపాలపల్లి 100 పడకల ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపడుతున్నట్లు తెలిసింది. ఈ మేరకు ఘటన విషయం పై స్థానిక ఎస్సై ని ఫోన్ ద్వారా వివరణ కోరగా అందుబాటులోకి రాలేదు.

# శ్యామ ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను కొనసాగించాలి

## బిజెపి మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్

## ఘనంగా వర్ధంతి వేడుకలు

చిట్యాల, జూన్ 23 ప్రభాతవార్త:

డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను కొనసాగించాలని బిజెపి మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం బలిదాన్ దివస్ సందర్భంగా శ్యామ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలను పార్టీ శ్రేణులతో కలిసి ఘనంగా నిర్వహి ంచారు. శ్యామ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ సాంస్కృతిక, ఆర్థిక జాతీయవాదమే పునాదిగా, సనాతన ధర్మ రక్షణ ధ్యేయంగా భారతీయ జనసంఘ్‌ను స్థాపించినట్లు తెలిపారు. "ఏక్ దేశ్ మే దో విధాన్, దో ప్రధాన్, దో నిశాన్ నహీ చలేగా" అనే నినాదంతో దేశ ఐక్యత కోసం తన ప్రాణాలు అర్పించిన ధీశాలి అని గుర్తు చేశారు. తన జీవితకాలం హైందవ సాంస్కృతి, వికాసం కోసమే కృషి చేశారని పేర్కొన్నారు .స్వతంత్ర భారతదేశ తొలి పరిశ్రమల మంత్రిగా, జమ్మూ కాశ్మీర్ కు ప్రత్యేక హోదా ను వ్యతిరేకిస్తూ పోరాటం చేసిన ఆయన, 1953లో అనుమానాస్పద పరిస్థితుల్లో జైలు లో మరణించినట్లు తెలిపారు. డాక్టర్ ముఖర్జీ ఏక్ బిధాన్, ఏక్ నిషాన్, ఏక్ ప్రధాన్‌ఖ్ అనే సూత్రంతో దేశానికి ఒకే చట్టం, ఒకే ప్రధాని, ఒకే జెండా ఉండాలని గలమెత్తిన గొప్ప మేధావి అని కొనియాడారు. ఆయన ఆశయాలే నేటి భారతీయ జనతా పార్టీకి మార్గదర్శక శక్తిగా నిలుస్తున్నాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకుడు గుండా సురేష్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మైదం శ్రీకాంత్, నాయకులు ఓదెల శ్రీహరి, కేంసారపు ప్రభాకర్, చెన్నవేని సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# బోర్లగూడెం రైతు వేదికలో సీడ్స్ మేళా

మహాముత్తారం, జూన్ 23, ప్రభాతవార్త



వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బోర్లగూడెం రైతువేదికలో ఖరీఫ్ 202627 సీజన్‌కు సంబంధించి సీడ్ మేళ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు రైతులకు వరి సాగుకు అనువైన 7 రకాల సన్న విత్తనాలను పంపిణీ చేసారు. అలాగే నానో యూరియా, నానో డీఏపీ ఎరువుల వినియోగంపై అవగాహన కల్పించారు. మండల వ్యవసాయ అధికారి జి.అనుష, వ్యవసాయ విస్తరణ అధికారులు ఏ. శివకృష్ణ, ఆర్.ప్రవళిక, ఆర్. శశివర్ధన్ పాల్గొన్నారు.

# అందుబాటులో సన్న వరి విత్తనాలు, నానో ఎరువులు

## ఏవో శ్రీనివాస్ రెడ్డి

చిట్యాల, జూన్ 23 ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏడు రకాల సన్న వరి విత్తనాలు, నానో ఎరువులన్ని అందుబాటులోకి తీసుకువచ్చినట్లు ఏవో శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. విత్తనమేళ కార్యక్రమంలో భాగంగా ఈనెల 30 వరకు విత్తనాలు నానో యూరియా, డిఏపి ఎరువులు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు . ఆసక్తి గల రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏ ఈ ఓ లు రమణ కుమార్, సస్నీ, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# జనగామలో ఆకస్మిక నార్కోటిక్స్ తనిఖీలు

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

మాదకద్రవ్యాల నిర్మూలనకు జనగామ పోలీసులు మరింత కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం జనగామపట్టణంలో ఆకస్మిక నార్కోటిక్స్ తనిఖీలు నిర్వహించారు. జనగామ ఎస్ఐలు భరత్, రతీష్, చెన్నకేశవులు, నర్సయ్యల ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది, డాగ్‌స్క్వాడ్ బృందం, కానిస్టేబుళ్లు,





శ్రీను, రమేష్ కలిసి ఈ తనిఖీలను చేపట్టారు. తనిఖీలలో భాగంగా జనగామ బస్టాండ్‌తో పాటు రైల్వేస్టేషన్, పట్టణంలోని పలు అనుమానాస్పద ప్రాంతాలు, వ్యక్తులను డాగ్ స్క్వాడ్ సహాయంతో క్షుణ్ణంగా పరిశీలించారు. మాదకద్రవ్యాల అక్రమరవాణా, నిల్వ వినియోగాన్ని అరికట్టడమే ఈ ప్రత్యేక తనిఖీల ప్రధాన ఉద్దేశ్యమని పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ మాదకద్రవ్యాలు యువత భవిష్యత్తును నాశనం చేయడమే కాకుండా సమాజ శాంతి భద్రతలకు కూడా ముప్పుగా మారుతున్నాయని పేర్కొన్నారు. ప్రజల సహకారం లేకుండా మాదకద్రవ్యాల నిర్మూలన సాధ్యంకాదని, తమ పరిసర ప్రాంతాల్లో ఎవరైనా మాదకద్రవ్యాలకు సంబంధించిన అనుమానాస్పద కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపేదిశగా ఇటువంటి ఆకస్మిక నార్కోటిక్స్ తనిఖీలు భవిష్యత్తులో కూడా నిరంతరం కొనసాగుతాయని పోలీసులు స్పష్టంచేశారు. ప్రజలభద్రత, యువత సంక్షేమంకోసం



పోలీసుశాఖ అన్నివిధాలుగా కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు.

# ఏబివిపి బంద్ విజయవంతం



నర్సంపేట, జూన్ 23, ప్రభాతవార్త

నర్సంపేటలో ఏబీవీపీ బంద్ విజయవంతమైనట్లు వరంగల్ జిల్లా కన్వీనర్ బానోతు శ్రావణ్‌కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు విద్య నాశనం అవుతున్నాయని రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి విద్యార్థి వ్యతిరేక విధానాలతో ముందుకు పోతూ విద్యార్థులను, తల్లిదండ్రులను గోసలు పెడుతున్నారన్నారు. ముఖ్యమంత్రిగా వ్యవహరిస్తు అదేవిధంగా రాష్ట్రంలో ప్రవేట్ కార్పోరేట్ పాఠశాలలు రోజుకు మితిమీరిపోతూ విద్యార్థుల నుంచి అధికంగా ఫీజులు వసూలు చేస్తూ నూతన విద్య హక్కు చట్టం తుంగలో తొక్కుతూ ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలు విచ్చలవిడిగా పట్టించుకోకుండా యొక్క రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. ఈ రాష్ట్రంలో ఎంఈఓ, డీఈఓ పోస్టులు వెంటనే భర్తీ చేయాలన్నారు. కేవలం ఈ యొక్క రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేట్ కార్పోరేట్ పాఠశాలలు పొత్తులగా మారి పాఠశాల విద్యను గాలికి వదిలేసిన ఈ ముఖ్యమంత్రి పాఠశాల విద్యను ఈ తెలంగాణ ప్రాంతంలో నాశనం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భూక్యాసిద్ధు, గౌతం, త్రినేష్ ,విజయ్, నవీన్, సంతోష్, తేజ, మురళి నాయక్, నివాస్, రాజేష్, గణేష్ , తన్వేష్, అభిలాష,తదితరులు పాల్గొన్నారు.

# విత్తనాలు సిద్ధం.. వర్షాలకోసం రైతన్నల నిరీక్షణ

**- వర్షాభావంతో బీడుగా మారుతున్న పొలాలు**

బచ్చన్నపేట, జూన్ 23 ప్రభాతవార్త :

ఆకాశంలో మేఘాలు కనిపిస్తున్నాయి... కానీ పొలంలో చినుకు పడడం లేదు. బచ్చన్నపేట మండలంలో ఆశించినస్థాయిలో వర్షాలు లేకపోవడంతో రైతుల్లో ఆందోళన నెలకొంది. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనప్పటికీ వర్షాభావ పరిస్థితులు కొనసాగుతుండటంతో వ్యవసాయ పనులు ముందుకు సాగడంలేదు. గత నెలతో పోలిస్తే ఈనెలలో నమోదైన వర్షపాతం తక్కువగా ఉండటంతో భూమిలో తేమశాతం పడిపోయింది. ఇప్పటికే విత్తనాలు, ఎరువులు సిద్ధంచేసుకున్న రైతులు వర్షాలకోసం ఎదురుచూస్తున్నారు. రుతుపవనాల బలహీనత, అల్పపీడన వ్యవస్థలు



ఏర్పడకపోవడం, వాతావరణంలో అనిశ్చిత పరిస్థితులు వర్షాల కొరతకు కారణమవుతున్నా యని నిపుణులు చెబుతున్నారు. పెట్టుబడులు పెట్టాం... పొలాలు సిద్ధం చేశాం... కానీ వాన జాడ కనిపించడంలేదు" అంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవారం రోజుల్లోనైనా మంచి వర్షాలు కురవకపోతే ఖరీఫ్‌సాగు ఆలస్యమై దిగుబడులపై ప్రభావంపడే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం మండల వ్యాప్తంగా రైతన్నలచూపు అంతా ఆకాశంవైపే ఉంది.

**- వర్షాలు కురువాలని మహిళల బతుకమ్మ ఆట..:**

బచ్చన్నపేట మండలంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో వానలు సమృద్ధిగా కురవాలని లింగంపల్లి గ్రామ మహిళలు సంప్రదాయ పద్ధతిలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. గ్రామంలోని మహిళలు బిందెలను ఒకేచోటపేర్చి, వాటి చుట్టూ యాపకొమ్మలు కట్టి, నీటితో నింపి వరుణదేవుడిని వేడుకున్నారు. మహిళలు వానలు కురవాలని కోరుతూ పాటలుపాడి, బతుకమ్మ ఆటలుఆడారు. రైతులు పంటల సాగుకోసం వర్షాలకోసం ఎదురుచూస్తున్న తరుణంలో మంచివర్షాలు కురిసి పంటలు బాగా పండాలని వారు ఆకాంక్షించారు.

# ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన డీఎఅండ్‌హెచ్‌వో



ఖానాపురం, జూన్ 23, ప్రభాతవార్త

మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా.సాంబశివరావు మంగళవారం సందర్శించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని సబ్ సెంటర్లలో అమలవుతున్న గర్భిణి స్త్రీల నమోదు , మాతా శిశు సంరక్షణ,వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం, అసంక్రమణ వ్యాధుల కార్యక్రమం, టీబీ కేసులు, టీబీ ప్రోగ్రాం గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం డిఎఅండ్‌హెచ్‌వో మాట్లాడుతూ జాతీయ ఆరోగ్య కార్యక్రమా లు పటిష్టంగా అమలుపరచాలని, వర్షాకాలం ఆరంభమైనందున సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సిబ్బందిని కోరారు. ఈనెల 28న పల్స్ పోలియో ప్రోగ్రాం, జూలై 13న డివార్మింగ్ డే ప్రోగ్రాంలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారి డాక్టర్ జ్యోతి, పల్లె డాక్టర్లు, డాక్టర్ కల్పన, డాక్టర్ సునీత, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సయ్యద్ జమీరుద్దీన్, సూపర్వైజర్ దామోదర్ రెడ్డి, నర్సింగ్ ఆఫీసర్స్ చిన్ని, సబిత ల్యాబ్ టెక్నీషియన్ వేణుగోపాల్, ఏఎన్ఎంలు స్వరూప,పరోషిణి విజయ రాణి, మోక్ష, మేరీ, మాదేవి, జ్యోతి, ప్రతిభ, హెల్త్ అసిస్టెంట్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# రసాయన ఎరువుల వినియోగం తగ్గించండి

నర్మెట, జూన్ 23 ప్రభాతవార్త :

రైతులు రసాయన ఎరువులను తగ్గించి సేంద్రియ ఎరువుల వాడకం పెంచాలని కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా తెలిపారు. నర్మెట మండలకేంద్రంలోని రైతువేదికలో మంగళవారం ఏర్పాటు చేసిన విత్తనమేళాను ప్రారంభించిన ఆయన మాట్లాడారు. సన్నరకం వరిసాగును పెంచాలని, పంటలమార్పిడి చేపట్టాలని, కూరగాయలు, పండ్లతో అభివృద్ధి చేయాలని రైతులకు సూచించారు. ధృవీకరించిన నాణ్యమైన విత్తనాలను మాత్రమే డీలర్లు విక్రయించాలని, విత్తన బిల్లులను, రైతులు పంటలు చేతికందేవరకూ భద్రపరచుకోవాలని తెలిపారు. నర్మెట వారాంతపు సంతలో వ్యవసాయ సబ్‌మార్కెట్ యార్డును మంజూరుచేయాలని సర్పంచ్ గొపగాని



శ్రీధర్‌గౌడ్ కలెక్టర్‌ను కోరగా ఆయన సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో డీఈవో అంబికాసోని, ఏడిఏ వసంత, సుగుణ, ఎంపీడీవో కావ్య శ్రీనివాసన్, ఎంపీవో ఉప్పగళ్ళ సంపత్ కుమార్, ఏవో మురళిబాబు, హెచ్ఓ సందీప్, దివ్య, ఏపీవో రమాదేవి, ఏఈవోలు జగదీష్, అనిత, కన్నయ్య, సర్పంచులు, డీలర్లు, రైతులు పాల్గొన్నారు.

# ఉసర్పంచ్‌ల ఐక్యతే లక్ష్యం

తరిగొప్పుల, జూన్ 23 ప్రభాతవార్త :

గ్రామపంచాయతీల బలోపేతం, ఉపసర్పంచ్‌ల హక్కులసాధనే ధ్యేయంగా మండల ఉపసర్పంచ్‌ల ఫోరం నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా ఉపసర్పంచ్‌ల ఫోరంఅధ్యక్షుడు పండుగ హరీష్ ముదిరాజ్, ఉపాధ్యక్షుడు కొర్ర శంకర్‌నాయక్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడిగా చిలివేరు మహేందర్, జిల్లా కార్యదర్శిగా నాగపురి కిషన్‌గౌడ్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా మూడవత్ రాజు, ఎర్ర మహేష్, ప్రధానకార్యదర్శిగా ఆకుల సురేష్, కార్యదర్శిగా భూఖ్య రవి, కోశాధికారిగా నీల సంపత్, సలహాదారుడిగా బి.రెడ్డి పాపిరెడ్డి, కార్యవర్గ సభ్యులుగా పెనుమల్ల రవి, సుంకరి కరుణాకర్, భుక్య మాన్సింగ్, బెజ్జం భవాని తదితరులను ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడు హరీష్ ముదిరాజ్ రాబోయే "హలో ఉపసర్పంచ్ - చలో హైదరాబాద్" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో మండల ఉపసర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు నూతనకమిటీకి అభినందనలు తెలిపారు.

# డా.శ్యాంప్రసాద్ ముఖర్జీకి ఘన నివాళులు

నర్మెట, జూన్ 23 ప్రభాతవార్త :

దేశ సమగ్రతకోసం జీవితాన్ని త్యాగంచేసిన డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ నేటి యువతకు ఆదర్శప్రాయుడని బిజెపి మండల ఉపాధ్యక్షుడు రాజబోయిన జహంగీర్, పార్టీ జిల్లా మాజీ కార్యదర్శి ఉపసర్పంచ్ అనిల్ కుమార్ అన్నారు. మంగళవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జంగిటి నాగేశ్వర్, బైరగోని ఆంజనేయులు, పాతూరి నారాయణరెడ్డి, నరేష్ పాల్గొన్నారు.

# మెరుగైన వైద్యసేవలు అందించండి

నర్మెట, జూన్ 23 ప్రభాతవార్త :

సిబ్బంది సమయపాలన పాటించి మెరుగైన వైద్యసేవలు అందించాలని డిప్యూటీ డిఎం హెచ్ఓ డాక్టర్ వాణిశ్రీ అన్నారు. నర్మెటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం తనిఖీచేసిన ఆమె రికార్డులను ఆసుపత్రి పరిసరాలను పరిశీలించారు. ఆసుపత్రులలోనే ప్రసవాలు జరిగేలా చూడాలని గర్భిణీలు, బాలింతల వివరాలను వందశాతం నమోదు చేయాలన్నారు.

# బచ్చన్నపేటలో విత్తనమేళా ప్రారంభం

బచ్చన్నపేట, జూన్ 23 ప్రభాతవార్త :

రైతువేదికలలో నిర్వహిస్తున్న విత్తనమేళా కార్యక్రమాన్ని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు. బచ్చన్నపేట కార్యక్రమంలో అధికారులు రైతులకు ప్రభుత్వ సూచించిన సన్నవడ్ల విత్తనాలు, కంది, కూరగాయల విత్తనాలపై అవగాహన కల్పించారు. మండలవ్యవసాయ అధికారి రైతులు ప్రభుత్వం సూచించిన ఏడు రకాల సన్నవడ్ల రకాలను సాగుచేసి బోనస్ పొందాలని, వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని పప్పుధాన్యాలు, నూనెగింజల పంటలసాగుపై దృష్టి సారించాలని సూచించారు. నానోయూరియా, నానోడీఏపీ వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ మండల అధికారి శరత్‌చంద్ర, బచ్చన్నపేట సర్పంచ్ అల్వాల నర్సింగరావు, కొడవటూరు దేవస్థానం చైర్మన్ వెంకట్‌రెడ్డి, వివిధ గ్రామాలకు చెందిన అభ్యుదయ రైతులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, విత్తన దుకాణదారులు పాల్గొన్నారు.

# 99 రోజుల ప్రగతి కార్యాచరణలో ములుగు జిల్లాకి విశిష్ట ఫలితాలు

**ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికలో ప్రజలకు చేరువైన ప్రభుత్వ పరిపాలన.**

**వినూత్న కార్యక్రమాలు, ఉత్తమ విధానాల అమలుతో రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచిన ములుగు జిల్లా.**

**ప్రజాపాలన ప్రగతి ప్రణాళికను నిరంతర ప్రక్రియగా కొనసాగించాలి.**

**ప్రతి శాఖ కార్యక్రమాలపై ప్రత్యేక డాక్యుమెంటేషన్ రూపొందించాలి**

**జిల్లా యంత్రాంగాన్ని అభినందించిన ప్రజాపాలన ప్రత్యేక అధికారి హనుమంత్ కె. జండాగే.**



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త, జూన్ 23:** 99 రోజుల ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో ములుగు జిల్లా విశిష్ట ఫలితాలు సాధించిందని, ఈ ప్రణాళిక ద్వారా ప్రజలకు ప్రభుత్వ పరిపాలన మరింత చేరువైందని, వినూత్న కార్యక్రమాలు, ఉత్తమ విధానాల అమలుతో ములుగు జిల్లా రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచిందని ప్రత్యేక అధికారి హనుమంత్ కె. జండాగే తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా ములుగు జిల్లాలో గత 99 రోజుల కాలంలో వివిధ శాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, సాధించిన పురోగతి, శాఖల వారీ విజయాలు, అమలు చేసిన వినూత్న కార్యక్రమాలపై మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రత్యేక అధికారి హనుమంత్ కె. జండాగే, ఐఏఎస్, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావుతో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లాలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా అన్ని శాఖల ద్వారా చేపట్టిన కార్యక్రమాల పురోగతిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ప్రజావాణి, గ్రామసభల ద్వారా అందిన భూ సమస్యలు, ఇతర సమస్యలకు సంబంధించిన వివరాలు తెలిపారు. ఫైల్ క్లియరెన్స్, పారిశుధ్యం, వైద్య ఆరోగ్య సేవలు, సంక్షేమ కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారంలో జిల్లాలో గణనీయమైన పురోగతి సాధించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన 99 రోజుల ప్రత్యేక కార్యాచరణలో ములుగు జిల్లా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ విశిష్ట ఫలితాలు సాధించిందన్నారు. ప్రజలకు నేరుగా చేరువయ్యే విధంగా ప్రభుత్వ పరిపాలనను అమలు చేయడంలో జిల్లా యంత్రాంగం సమర్థవంతంగా పనిచేసిందని అభినందించారు. జిల్లాలో గత 99 రోజులలో చేపట్టిన కార్యక్రమాల అమలును శాఖల వారీగా సమీక్షిస్తూ, ఇప్పటికే సాధించిన లక్ష్యాలతో పాటు ఇంకా పూర్తికాని అంశాలను గుర్తించి, వాటి పూర్తి కోసం సంబంధిత అధికారులు సమిష్టిగా స్పష్టమైన కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని సూచించారు. ప్రతి శాఖ అమలు చేసిన కార్యక్రమాల ద్వారా ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూరిందని తెలిపారు. సమీక్షలో భాగంగా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బాల గ్రామసభలు, బాల్య వివాహాల నిరోధానికి చేపట్టిన అవగాహన కార్యక్రమాలు, విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యా వారోత్సవాలు, విద్యార్థులకు అందించిన ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన శిక్షణ, మహిళా సాధికారతకు ప్రభుత్వం అమలు చేస్తున్న మహిళా శక్తి కార్యక్రమం ద్వారా జిల్లాలో మహిళలు సాధించిన విజయాలను ప్రత్యేకంగా ప్రస్తావించారు. అంగన్‌వాడీ కేంద్రాలకు విద్యుత్ సౌకర్యాల కల్పన, ఆయిల్ పామ్ సాగు కోసం అర్హులైన రైతుల గుర్తింపు, కొత్త విద్యా సంవత్సరానికి పాఠశాలల సన్నద్ధత, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి, మహాలక్ష్మి, చేయూత, కొత్త రేషన్ కార్డులు వంటి సంక్షేమ పథకాల అమలు, జిల్లాలో చేపడుతున్న వివిధ మౌలిక సదుపాయాల అభివృద్ధి పనుల పురోగతిని కూడా సవివరంగా సమీక్షించారు. సాధించిన విజయాలను సమగ్ర నివేదిక రూపంలో సిద్ధం చేస్తున్నామని, ఇంకా పెండింగ్‌లో ఉన్న లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేందుకు అన్ని శాఖలు మరింత సమన్వయంతో పనిచేయాలని ప్రత్యేక అధికారి స్పష్టం చేశారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో "ప్రగతి" అంటే అభివృద్ధి, "ప్రణాళిక" అంటే కార్యాచరణ అని పేర్కొంటూ, అభివృద్ధిని సాధించేందుకు ప్రణాళికాబద్ధమైన పని విధానం అవసరమని తెలిపారు. ప్రతి అధికారి బాధ్యతా యుతంగా పనిచేస్తూ ప్రజలకు మరింత చేరువ కావాలని, జిల్లా అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని ప్రత్యేక అధికారి సూచించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో ములుగు జిల్లా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ విశేష ఫలితాలు సాధించిందని ప్రత్యేక అధికారి హనుమంత్ కె. జండాగే, ఐఏఎస్ తెలిపారు. జిల్లాలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నేరుగా ప్రజలకు చేరే విధంగా యంత్రాంగం సమర్థవంతంగా పని చేసిందన్నారు. ప్రజలకు ప్రభుత్వం మరింత చేరువయ్యేలా సేవల అందింపు, సంక్షేమ పథకాల అమలు, మౌలిక వసతుల అభివృద్ధి, మహిళా సాధికారత, విద్య, వైద్యం, వ్యవసాయం తదితర రంగాలలో జిల్లాలో అమలు చేసిన కార్యక్రమాలు మంచి ఫలితాలను ఇచ్చాయని పేర్కొన్నారు. ఇప్పటికే సాధించిన విజయాలను సమగ్రంగా నమోదు చేసి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక రూపంలో అంద జేస్తున్నామని, ఇంకా నిర్దేశించిన లక్ష్యాలను గడువులోగా పూర్తి చేసేందుకు జిల్లా యంత్రాంగం ఇదే సమన్వయంతో పనిచేయాలని సూచించినట్లు తెలిపారు. ములుగు జిల్లా అమలు చేస్తున్న పలు వినూత్న కార్యక్రమాలు ఇతర జిల్లాలకు కూడా ఆదర్శంగా నిలిచే స్థాయిలో ఉన్నాయని ప్రత్యేక అధికారి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, డీఎఫ్‌వో వికాస్ మీనా, అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్. మహేందర్ జీ, డీఆర్వో రవికుమార్, జిల్లా అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## విద్యుత్ ఘాతానికి దుక్కిటేద్దు మృతి

**విద్యుత్ శాఖ నిర్లక్ష్యమే అంటున్న బాధితులు.**

**లక్ష రూపాయల విలువ గల ఎద్దు అంటూ కన్నీటి పర్యంతమైన గిరిజన రైతు.**



**మంగపేట ప్రభాత వార్త జూన్ 23:** ములుగు జిల్లా మంగపేట మండలం బండారుగూడెం గ్రామంలో మంగళవారం విషాద ఘటన చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన గిరిజన రైతు తోలేం రాంబాబుకు చెందిన సుమారు లక్ష రూపాయల విలువైన దుక్కిటేద్దు విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందింది. సంబంధిత విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యమే ఈ ఘటనకు కారణ మైందని రైతు రాంబాబు ఆవేదన వ్యక్తం చేస్తూ కన్నీటి పర్యంతమయ్యాడు. ఇటీవల నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ పరిధిలోనే ఈ ప్రమాదం జరగడం అధికారుల పనితీరుపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. మండలంలో కొంతకాలంగా విద్యుత్ వ్యవస్థ నిర్వహణలో ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపించిందనే ఆరోపణలు వినిపిస్తున్న నేపథ్యంలో ఈ ఘటన మరిన్ని అనుమానాలకు తావిస్తోంది. భద్రతా ప్రమాణాలు పాటించడంలో నిర్లక్ష్యం జరిగిందా అనే కోణంలో విచారణ చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు. దుక్కిటేద్దు మృతితో తీవ్ర ఆర్థిక నష్టాన్ని ఎదుర్కొన్న రైతు కుటుంబానికి తక్షణమే నష్టపరిహారం అందించాలని, ఘటనపై సమగ్ర విచారణ జరిపి రైతుకి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు.

## గోండ్వానా సంక్షేమ పరిషత్ కార్యాలయం ప్రారంభం

వెంకటాపురం, ప్రభాతవార్త



వెంకటాపురం మండలం బెస్తగూడెం గ్రామ పంచాయితీలో కొమరం భీం కాలనీలో నూతంగా గొండ్వానా సంక్షేమ పరిషత్ కార్యాలయం రాష్ట్ర కార్యదర్శి, పూనెం సాయి, ములుగు జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్ చేతుల మీదగా ప్రారంభించారు. ఈ సంధర్భంగా కొమరం భీం కాలనీ ఆదివాసులతో సమావేశమై రాష్ట్ర కార్యదర్శి సాయి దోర మాట్లాడారు. ఏండ్ల తరబడి ఆదివాసుల కోసం నిరంతర ఉద్యమాలు చేస్తున్న తరుణంలో ఈరోజు కొమరం భీం కాలనీ ఆదివాసులు వారి స్వతహాగా గోండ్వాన సంక్షేమ పరిషత్ కోసం కొంత స్థలాన్ని కేటాయించి దాంట్లో కార్యాలయం ఏర్పాటు చేయడం చాలా ఆనందదాయకంగా ఉందని అన్నారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో కొమరం భీం కాలనీ జీఎస్పీ కార్యాలయం నుంచి ఉద్యమ కార్యచరణ రూపొందిస్తామని ఈ సందర్భంగా తెలియజేయ చేశారు. ఈ కార్యక్రమంలో జిఎస్పి కార్యకర్తలు తాటి రాజేష్, తాటి లక్మయ్య , తాటి మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లావ్యాప్తంగా ఘనంగా ప్రారంభమైన విత్తన మేళా.

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త, జూన్ 23**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు నాణ్యమైన విత్తనాలను అందుబాటులో ఉంచే లక్ష్యంతో మంగళవారం జిల్లావ్యాప్తంగా రైతు వేదికలలో విత్తన మేళా కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. రాబోయే ఖరీఫ్ సీజన్‌ను దృష్టిలో ఉంచుకొని రైతులకు వివిధ రకాల సన్న రకాల వరి విత్తనాలు, పత్తి, మొక్కజొన్న, కూరగాయలు, పప్పుధాన్యాల విత్తనాలను అధీకృత డీలర్ల ద్వారా విక్రయించేందుకు ఏర్పాట్లు చేయబడ్డాయి. రైతులకు సులభంగా అందుబాటులో ఉండేలా రైతు వేదికల వద్ద ప్రత్యేక విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. వ్యవసాయ శాఖ డైరెక్టర్ , జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ములుగు రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమాన్ని ఆత్మ కమిటీ చైర్మన్ కొండెం రవీందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు రాజేందర్ గౌడ్, జిల్లా వ్యవసాయాధికారి సురేష్ కుమార్, జిల్లా ఉద్యానశాఖ అధికారి సంజీవరావు, వ్యవసాయ అధికారి పరమేశ్వర్, ఉద్యానవన శాఖ అధికారి శ్రీకాంత్, వ్యవసాయ విస్తరణ అధికారి జ్యోతి, రైతు సోదరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ఈ రోజు నుంచి వారం రోజుల పాటు జిల్లాలోని అన్ని రైతు వేదికలలో రైతులకు విత్తనాలు అందుబాటులో ఉంచబడతాయని తెలిపారు. అలాగే ములుగు మండలంలోని ఐదు రైతు వేదికలలో సంబంధిత వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో సర్పంచుల చేతుల మీదుగా విత్తన మేళా కార్యక్రమాలను ప్రారంభించడం జరిగిందనీ వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు.



# మంగపేట మండలానికి మహర్ధశ
# 6.85 కోట్ల నిధులు మంజూరు

### సీతక్క చొరవతో పల్లెల్లో అభివృద్ధి. గుమ్మడి సోమయ్య.



**మంగపేట మే23, ప్రభాతవార్త.** రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క చొరవతో మంగపేట మండలానికి రూపాయలు 6.85 కోట్ల ట్రైబల్ వెల్ఫేర్ నిధులు మంజూరీ అయినట్టు పంచాయితీరాజ్ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య తెలిపారు. మంగళవారం మండలంలోని కమలాపురం గ్రామ సమావేశంలో ఆయన మాట్లాడుతు స్థానిక ఐటీడీఏ నుండి ట్రైబల్ వెల్ఫేర్ నిధులను మండలంలోని 23 గ్రామ పంచాయితీలలో సీసీ రోడ్ల నిర్మాణం కోసం మంజూరి చేసినట్టు తెలిపారు. విడుదలైన నిధులతో మారుమూల గ్రామాలలో సైతం అంతర్గత రోడ్లు సీసీ రోడ్లుగా మారనున్నాయని దీంతో ఆయా గ్రామాల రూపు రేఖలు సైతం మారనున్నట్టు తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి మంత్రి సీతక్క ములుగు నియోజక వర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ములుగు నియోజక వర్గాన్ని అభివృద్ధిలో ముందుండేలా దృష్టిని సారించారని అన్నారు. ఇప్పటికే నియోజక వర్గంలో వందల కోట్ల నిధులను విడుదల చేసి అన్ని మండలాల్లోని గ్రామాలను అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. గత పాలకుల పదేండ్ల పాలనలో అలసి సోలసిన ములుగు జిల్లాను అన్ని రంగాల్లో దూసుకు పోయేలా సీతక్క పాలన ఉందని అన్నారు. నియోజక వర్గాన్ని అభివృద్ధి చేస్తున్న సీతక్కకు నియోజక వర్గ ప్రజలు అభినందనలు తెలుపతున్నారని సోమయ్య అన్నారు, బీఆర్ ఎస్ వారు చేయని అభివృద్ధిని సీతక్క చేస్తుంటే జీర్ణించుకోలేని ప్రతిపక్షాలు బట్ట కాల్చి మీద వేస్తున్నారని అసత్యపు ఆరోపణలు చేసి దొంగల్లా దాక్కుంటున్నారని విమర్శించారు ఆరోపణలు చేస్తున్న వారికి నిజంగా విషయం (సబ్జెక్ట్ )తెలుసా లేక సోషల్ మీడియాలో ఉన్న చెంచాలతో ప్రచారాలు చేయించుకుంటున్నారా అని విమర్శించారు. సీతక్క చేస్తున్న అభివృద్ధికి ప్రజలు జేజేలు పలుకుతుంటే నెత్తిన తాటిపండు పడ్డ నక్కల్లా బీఆర్ఎస్ పార్టీ నాయకులు మొరుగుతున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా తప్పుడు ఆరోపణలు మానుకుని అభివృద్ధిని ఆస్వాదించాలని హితవు పలికారు ఈ సమవేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షుడు మైల జయరాంరెడ్డి, జిల్లా బీసీ సెల్ ఉపాద్యక్షుడు పెద్ది నర్సింహారావు.ఎస్టీ సెల్ మండల అద్యక్షుడు చాద మల్లయ్య, మైనార్టిసెల్ అద్యక్షుడు హిదాయితుల్లా, కమలాపురం గ్రామ పార్టీ అద్యక్షుడు బేవర సత్యన్నారాయణ, పాల్గొన్నారు.

# 2023 పీడకల మళ్లీ వద్దు
# ప్రాణాలతో చెలగాటం ఆడొద్దు

### పసర ఎస్సై తాజుద్దీన్ హెచ్చరిక




**గోవిందరావుపేట ప్రభాతవార్త** గోవింద రావుపేట మండల పరిధిలో ఉన్న వాగులు గత మూడు రోజుల క్రితం నుంచి కురుస్తున్న వర్షాలకి వాగులు చిన్నపాటి బ్రిడ్జిలు వరద ఉధృతికి పొంగి పొర్లుతున్నాయి. మండల ప్రజలు ఎవరు కూడా చిన్నవాగని అశ్రద్ధ చేయొద్దని, 2023 జూలై 27న సంభవించిన వరద బీభత్సం పునరావృతం కాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పసర ఎస్సై తాజుద్దీన్ హెచ్చరించారు. వర్షాకాలం నేపథ్యంలో మండలంలోని ముంపు ప్రాంతాల ప్రజలకు ఆయన సూచనలు జారీ చేశారు.ముంపు ప్రమాదం ఉన్న ప్రాంతాలు:మండల కేంద్రంలోని దయ్యాలవాగు, గుండ్ల వాగు ప్రాజెక్ట్ పరిసరాల ప్రాంతాల వంపు ఉన్న ప్రజలు అలాగే, పసర పరిధిలోని అభ్యుదయ కాలనీ, ఎస్సీ కాలనీ, ప్రాజెక్ట్ నగర్ వాసులు అశ్రద్ధ వహించవద్దని ఎస్సై కోరారు. "2023లో ఈ కాలనీలన్నీ నీట మునిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మళ్లీ అలాంటి పరిస్థితి వచ్చే అవకాశం ఉంది. ఏ సమయంలో వర్షాలు కురుస్తాయో తెలియని పరిస్థితి నెలకొంది" అని ఆయన తెలిపారు.ఎస్సై సూచనలు నిషేధాలువర్షం ఉధృతంగా ఉన్నప్పుడు అనవసరంగా బయటకు రావద్దు. వస్తే చర్యలు తప్పవు.వాగుల ఉధృతికి వాగు దాటే ప్రయత్నం చేయవద్దు. గతంలో ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఉన్నాయి.పిడుగుల ప్రమాదం ఉన్నందున చెట్ల కింద, బహిరంగ ప్రదేశాల్లో ఉండవద్దు.భారీ గాలులకు కూలిన విద్యుత్ తీగలను ముట్టుకోవద్దు, వాటికి దూరంగా ఉండాలి.పిల్లలను వాగుల వద్దకు పంపే బాధ్యత తల్లిదండ్రులదే అవుతుంది.ఇది ఆటలు ఆడుకునే సమయం కాదు. 2023 జూలై 27న నీళ్ల ఇళ్లలోకి వచ్చి ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకున్నారు. మళ్లీ అలా జరగొద్దంటే సూచనలు పాటించాలి. ప్రమాదం అనిపిస్తే వెంటనే సమాచారం అందించాలి. నిర్లక్ష్యం చేస్తే నష్టపోయేది ప్రజలే" అని ఎస్సై తాజుద్దీన్ పేర్కొన్నారు.అత్యవసర సంప్రదింపు నంబర్లు:డయల్ 100, ట్రాన్స్ కంట్రోల్ రూమ్ 8712670085,"మీ భద్రత మా బాధ్యత. అయితే ప్రజల సహకారం లేకపోతే మేమేం చేయలేం. జాగ్రత్తగా, సురక్షితంగా ఉండండి" అని ఎస్సై విజ్ఞప్తి చేశారు.

# అభివృద్ధి అంటేనే మంత్రి సీతక్క.

### అఖినేపల్లి మల్లారం గ్రామానికి 2కోట్లతో సీసీ రోడ్ పనులు.
### జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి.



**మంగపేట మే23, ప్రభాతవార్త.** పల్లెల అభివృద్ధి ప్రదాత మంత్రి సీతక్క అని జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాసిరెడ్డి సాంబశివరెడ్డి అన్నారు. మంగళవారం అకినేపల్లి మల్లారం నుండి ఎస్టి కాలనీ వరకు గల పంచాయతీరాజ్ రహదారి అభివృద్ధిలో భాగంగా యం ఆర్ ఆర్ నిదుల నుండి మంజూరైన రూపాయలు రెండు కోట్ల సీ సీ రహదారి నిర్మాణ పనులను స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి సాంబశివరెడ్డి భూమి పూజ నిర్వహించి పనులను ప్రారంభించారు ఈ సందర్భంగా సాంబశివరెడ్డి మాట్లాడుతూ అకినేపల్లి మల్లారం ఎస్టీ కాలనీ గ్రామాల ప్రజలు కోరిన వెంటనే సీ సీ రహదారి నిర్మాణానికి రూపాయలు రెండు కోట్ల నిధులను మంజూరు చేసిన మంత్రి సీతక్కకి ఎప్పుడు రుణపడి ఉంటామని కృతజ్ఞతలు తెలిపారు రహదారి కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలతో త్వరితగతిన రహదారి నిర్మాణం పూర్తి చేయాలని సాంబ శివరెడ్డి సూచించారు ఈ కార్యక్రమంలో ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లక్కీ వెంకన్న కాంగ్రెస్ నాయకులు ధూళిపాల బాలకృష్ణ కాంట్రాక్టర్ రాకేష్ గ్రామస్తులు లక్కీ రాజ్యం పాల్గొన్నారు.

# చల్వాయి మోడల్ స్కూల్‌కు
# సోషల్ ఆడిట్ టీం కితాబు

### గోవిందరావుపేట ప్రభాతవార్త



నాణ్యమైన విద్యను అందిస్తూ చల్వాయి తెలంగాణ మోడల్ స్కూల్ జూనియర్ కళాశాల సోషల్ ఆడిట్ టీం ప్రశంసలు అందుకుంది. రాష్ట్రంలో 5600కు పైగా పాఠశాలల్లో చేపట్టిన సోషల్ ఆడిట్‌లో భాగంగా ములుగు జిల్లాలో ఎంపికైన 51 పాఠశాలల్లో మొదటిగా చల్వాయి మోడల్ స్కూల్‌ను ఆడిట్ టీం సందర్శించింది.

**ఆడిట్ వివరాలు:** సి. ఈ.ఎస్. ఎస్.హైదరాబాద్ టీం లీడర్ వి.మల్లారెడ్డి నేతృత్వంలో సంతోష్, వి. శృతిలతో కూడిన బృందం ఉదయం 9 గంటలకు ఆకస్మిక తనిఖీ చేపట్టింది.

**ప్రత్యేకతలు:** సమగ్ర శిక్ష నిధుల సక్రమ వినియోగం, అత్యాధునిక ల్యాబ్‌లు, లైబ్రరీ, కంప్యూటర్ ల్యాబ్, శుభ్రమైన బాత్రూమ్స్, హాస్టల్ సౌకర్యాలను టీం క్షుణ్ణంగా పరిశీలించింది. ఉపాధ్యాయుల బోధనా విధానం, టి.ఎల్. ఎం. వినియోగం, మిడ్ డే మీల్స్ నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేసింది.

**గ్రామస్తుల హర్షం:** గ్రామ సర్పంచ్ మేకల రాధ, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ టి.హరిత, పేరెంట్స్, విద్యార్థుల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకున్న టీం, పాఠశాల నిర్వహణ బెస్ట్‌గా ఉందని కితాబిచ్చింది.

**టీం లీడర్ హామీ:** వి. మల్లారెడ్డి మాట్లాడుతూ, పాఠశాలకు అవసరమైన ఫర్నిచర్, మరమ్మతులు, ఇతర వసతుల కోసం పై అధికారులకు సిఫారసు చేస్తామని తెలిపారు. ప్రిన్సిపల్ జి.కుమార్, ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు.నాణ్యమైన విద్యతో చల్వాయి మోడల్ స్కూల్ జిల్లాకే ఆదర్శంగా నిలుస్తోందని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## ఏటూర్‌నాగారం వార్త

# యువజన కాంగ్రెస్ ములుగు జిల్లా
# అధికార ప్రతినిధిగా ఎడ్ల నరేష్..

### ములుగు జిల్లా యువజన కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి
### జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఇస్సార్ ఖాన్.



**మంగపేట మే23, ప్రభాతవార్త.** మంగపేట మండలం లోనీ బుచ్చంపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎడ్ల నరేష్ ని జిల్లా యూత్ కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా మంగళ వారం ఏక గ్రీవంగా నియ మించారు.ఈ మేరకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోకన్న ఆదేశాల మేరకు, రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ కుంజా సూర్య భాయ్ సూచనల మేరకు, మంగపేట మండలం లోనీ బుచ్చంపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎడ్ల నరేష్ ని జిల్లా యూత్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి ఏకగ్రీవంగా ప్రకటించిన జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇస్సార్ ఖాన్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ములుగు జిల్లా లో అతి త్వరలో పూర్తి స్థాయి జిల్లా, నియోజకవర్గం యువజన కాంగ్రెస్ కమిటీ ను అధిష్టాన నిర్ణయం మేరకు పూర్తి చేస్తాం అని తెలియజేస్తూ కష్టపడే ప్రతి ఒక్కరికి పదవులు లభిస్తాయి అని తెలియజేస్తూ రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు 100శాతం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యం గా కృషి చెయ్యాలి అదేవిధంగా యువజన కాంగ్రెస్ బలోపేతానికి నడుం బిగించాలని కోరారు.

# భారీ వర్షానికి ఇల్లు నేలమట్టం

### వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ::



సోమవారం రాత్రి నుండి కురుస్తున్న భారీ వర్షానికి ఇల్లు గోడలు కూలిపోయి నిరాశ్రయులుగా మారిన సంఘటన మండలంలోని ఇంచన్చెరువు పల్లి గ్రామంలో జరిగింది. బాధితుడు నునావత్ మోహన్దాస్ తెలిపిన వివరాల ప్రకారం... కూలి పని చేసుకుంటూ బ్రతుకుతున్న మేము సోమవారం రాత్రి నుండి భారీ వర్షం పడడంతో మట్టి గోడలతో నిర్మించుకున్న తన ఇల్లు మంగళవారం ఉదయం ఇంటి పైకప్పుతో పాటు గోడలు నీలమట్టమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. నిరాశ్రయులమైన తమ కుటుంబం రోడ్డున పడిందని అధికారులు స్పందించి ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేసి ఆదుకోవాలని మోహన్ దాస్ విజ్ఞప్తి చేశాడు.

# విత్తన మేళ పై అవగాహన సదస్సు

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ::** మండల కేంద్రం తో పాటు లక్ష్మీదేవి పేట గల ఐదు రైతు వేదికలలో విత్తన మేళా నిర్వహించామని మండల వ్యవసాయ అధికారి శైలజ తెలిపారు.. ఈ మేళాలో ప్రభుత్వం సూచించిన ఏడు సన్న రకాల వరి విత్తనాలపై అవ గహన కల్పించామని అన్నారు. అలాగే వివిధ పంటలకు సంబంధించిన విత్తనాలు, రైతులు తమకు అవసరమైన నాణ్యమైన విత్తనాలను ఒకే చోట కొనుగోలు చేసుకునే అవకాశం కల్పించామని పేర్కొన్నారు. విత్తనాలతో పాటు నానో ఎరువుల వాడకంపై రైతులకు అవగాహన కల్పించినట్లు ఏవో శైలజ తెలిపారు .ఈ కార్యక్రమం లో మండలంలోని ఏ ఈ ఓ లు, ఉప సర్పంచ్ కొండ తిరుపతి, రైతులు కోటి, తిరుపతిరెడ్డి, బొంతల సంపత్, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఊరచెరువు అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్, జీడబ్ల్యూఎంసీ ప్రత్యేక అధికారి చాహత్ బాజ్‌పాయి**

జూన్ 23, ప్రభాతవార్త, హనుమకొండ టౌన్: గోపాల్‌పూర్ ఊరచెరువులో కొనసాగుతున్న డీసిల్టేషన్ (పూడిక తొలగింపు), రీటైనింగ్ వాల్ నిర్మాణ పనులను వేగవంతం చేసి, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ మరియు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (జీడబ్ల్యూఎంసీ) ప్రత్యేక అధికారి చాహత్ బాజ్‌పాయి అధికారులను ఆదేశించారు. మంగళవారం హనుమకొండలోని గోపాల్‌పూర్ ఊరచెరువును సందర్శించిన కలెక్టర్, అక్కడ కొనసాగుతున్న డీసిల్టేషన్ మరియు రీటైనింగ్ వాల్ నిర్మాణ పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనుల నాణ్యత, వేగంపై ఇరిగేషన్ మరియు జీడబ్ల్యూఎంసీ ఇంజినీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో చెరువు అభివృద్ధి పనులకు మరింత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా అదనపు యంత్రాలు,



సిబ్బందిని వినియోగించి డీసిల్టేషన్ మరియు రీటైనింగ్ వాల్ నిర్మాణ పనులను ఈ వారంలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. చెరువుల పునరుద్ధరణ ద్వారా వర్షపు నీటి నిల్వ సామర్థ్యం పెరగడంతో పాటు పరిసర ప్రాంతాల్లో భూగర్భ జలాల మట్టం మెరుగుపడుతుందని, ప్రజలకు దీర్ఘకాలిక ప్రయోజనాలు కలుగుతాయని కలెక్టర్ పేర్కొన్నారు. పనుల నాణ్యత విషయంలో రాజీ పడకుండా, నిరంతర పర్యవేక్షణతో చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ పరిశీలనలో జీడబ్ల్యూఎంసీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవికుమార్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజ్‌కుమార్, అసిస్టెంట్ ఇంజనీర్ తహసీల్దార్ రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## సర్‌పై అప్రమత్తంగా ఉండాలి

**ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్**

జూన్ 23, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :సర్ పై బి ఎల్ ఏ లు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం మాజీ చీఫ్ విప్ హనుమకొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. వరంగల్ పశ్చిమ పరిధిలోని 7 డివిజన్ల పరిధిలోని బీఎల్ఏల సమావేశాన్ని మంగళవారం రోజున బాలసముద్రంలోని భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ... జూన్ 25 నుంచి ఎస్ఐఆర్ ప్రక్రియ మొదలుకాబోతోందని అన్నారు. సర్‌పై అప్రమత్తంగా ఉండాలని, నియోజకవర్గ పరిధిలోని డివిజన్ స్థాయిలోని బూత్‌ల వారీగా బీఎల్ఏలు అందరు వారివారి పోలింగ్ బూత్ పరిధిలో క్షేత్ర స్థాయిలో తిరగాలని సూచించారు. ఓటర్‌ను ప్రత్యక్షంగా కలుస్తూ... ఓటర్ మ్యాపింగ్ చేయించాలని తెలిపారు. సర్ ప్రక్రియపై అప్రమత్తంగా ఉంటూ.. ఓటరు నమోదుకు, ఓటరు ఓటును కాపాడే బాధ్యతను తీసుకోవాలని అన్నారు. బీఎల్‌వోలతో కలిసి పని చేస్తూ... ప్రతీ ఓటరును కలవాలని సూచించారు. నా బూత్ నా బాధ్యత అన్న నినాదంతో పని చేయాలని తెలిపారు. పార్టీ కోసం నిబద్ధత పని చేసేవారికి తప్పకుండా అవకాశాలు వస్తామని భరోసానిచ్చారు. కష్టకాలంలో పార్టీకి కార్యకర్తలకు తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని నాయకులకు



సూచించారు. ప్రజా సమస్య పరిష్కారమే ఎజెండాగా పని చేయాలని అన్నారు. ప్రజలను ఇబ్బందిపెడుతున్న పాలక పక్షాన్ని ఎండగట్టేందుకు కలిసి పోరాడుదామని పిలుపునిచ్చారు. కక్షపూరిత రాజకీయాలను సైతం ధైర్యం, న్యాయస్థానాల పరిధిలో ఎదుర్కొందామని అన్నారు. కాంగ్రెస్ మోసాలను ప్రజలకు వివరిస్తూ... పార్టీగా, నాయకులుగా ప్రజలకు అండగా ఉందామని తెలిపారు రానున్న రోజుల్లో పార్టీ బలోపేతంలో భాగంగా సభ్యత్వ నమోదు చేపట్టనున్నారు. నిజాయితీగా, నిబద్ధతతో పార్టీ కోసం పని చేస్తున్నవారిని పార్టీ గుర్తించి పార్టీ పదవులు సైతం వస్తామని అన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వాన్ని సంఖ్యగా కాకుండా బలమైన పార్టీ పునాది కోసం చేపడదామని పిలుపునిచ్చారు. పార్టీని అంటిపెట్టుకొని ఉన్నవారిని తాను, పార్టీ కచ్చితంగా గుర్తుపెట్టుకుంటుందని స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో కార్యకర్తలు, నాయకుల అభీష్టం మేరకే పార్టీ తాను నడుచుకుంటానని అన్నారు.




## మాజీ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం



.. దామెర, జూన్ 23: ప్రభాతవార్త

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిపై మాజీ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ మంగళవారం దామెర మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ఆయన దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో దామెర మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దుబాసి రాజేందర్ మాట్లాడుతూ, పరకాల నియోజకవర్గంలో గత పదేళ్లలో జరగని అభివృద్ధి పనులు ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి హయాంలో రెండేళ్లలోనే జరిగాయని పేర్కొన్నారు. పరకాల అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యేపై కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేస్తే సహించబోమని హెచ్చరించారు. భవిష్యత్తులో ఇలాంటి వ్యాఖ్యలు పునరావృతమైతే తీవ్ర స్థాయిలో నిరసనలు చేపడతామని తెలిపారు.

## విద్యార్థుల్లో సమాచార హక్కు చట్టం పై అవగాహన అవసరం

జూన్ 23, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్



:విద్యార్థులకు సమాచార హక్కు చట్టంపై అవగాహన ఉండాలని సమాచార హక్కు అవగాహన సాధన సమితి నాయకులు కొంగర వరుణ్ విప్లవ అన్నారు. మంగళవారం హనుమకొండ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో ఆయన మాట్లాడుతూ సమాచార హక్కు చట్టంపై గత పది సంవత్సరాలుగా సాధన సమితి ఆర్టిఐ ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. ప్రస్తుతం విద్యార్థుల్లో సమాచార హక్కు చట్టం ప్రత్యేకత అవగాహన కల్పించడం అవసరం ఉందని భావించి స్టూడెంట్స్ రైట్ టు ఇన్ఫర్మేషన్ యాక్ట్ ఫోరం ద్వారా వేదికను ప్రారంభిస్తున్నామని అన్నారు. ఈ ఉద్యమం మరింత బలోపేతం అయితే విద్యార్థులకు ఉండే బాధ్యతలు హక్కులు ప్రాధాన్యమైన హక్కుల గురించి తెలుసుకొని పోరాడి ఈ ఆర్టిఐ యాక్ట్ ద్వారా సాధించుకోవచ్చని అన్నారు. ప్రధానంగా మా సాధన సమితి డిమాండ్స్ ఏంటి అంటే ప్రజలకు అందుబాటులో న్యాయం జరగాలంటే ఈ రాష్ట్ర సమాచార కమిషన్ ప్రాంతీయ బ్రాంచీలుగా ఏర్పాటు చేయడం మా ముఖ్య ఉద్దేశం అని అన్నారు. ఉదాహరణకు ప్రాంతీయ బెంచ్ మొదట వరంగల్ జిల్లా కావాలని, రెండవది ప్రాంతీయ బెంచ్ ఖమ్మం కావాలని అలాగే ఒక వ్యక్తి గాని సామాన్యుడు గానీ ఆర్టిఐ యాక్టివిస్ట్ గాని అప్పీల్ కోసం విచారణ ఎదుర్కొన్నట్లయితే ఆ వ్యక్తి హైదరాబాద్ కు అతి కష్టంగా వెళ్లవలసిన అవసరం ఉండదు అని అన్నారు. అంతేకాక మొట్టమొదటిగా వరంగల్ ప్రాంతీయ బెంచ్ ఏర్పాటు చేయాలని మా యొక్క న్యాయమైన హక్కు అని డిమాండ్స్ నెరవేర్చని పక్షంలో హైదరాబాదులోని రాష్ట్ర సమాచార కమిషన్ కార్యాలయం ముందు ప్రజాస్వామ్య బద్ధంగా శాంతియుతంగా ఆందోళనలో చేసి మా హక్కు సాధించుకుంటామని అన్నారు.

## దామెర రైతు వేదికలో విత్తన మేళా నిర్వహణ

దామెర, జూన్ 23: ప్రభాతవార్త

దామెర మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం విత్తన మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. రానున్న వర్షాకాల సీజన్‌కు అనుకూలమైన వరి వంగడాల సాగు విధానాలపై వ్యవసాయ అధికారి రాకేష్ రైతులకు అవగాహన కల్పించారు. తెలంగాణ ప్రభుత్వం సూచిస్తున్న ఏడు రకాల వరి సాగు విత్తనాల గురించి వివరించి, రైతులు తమ గ్రామ పరిస్థితులకు అనుగుణంగా విత్తనాలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా నానో యూరియా, నానో డీఏపీ ఎరువుల వినియోగం, వాటి ప్రయోజనాల గురించి రైతులకు వివరించారు. దామెర సర్పంచ్ కల్పన మాట్లాడుతూ ప్రస్తుత వర్షాకాల పరిస్థితులకు అనుగుణంగా ఆరుతడి పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి వంగరి రామకృష్ణ, దామెర సర్పంచ్ కల్పన, ల్యాదెల్ల సర్పంచ్ బొంకూర్ రవి యాదవ్‌తో పాటు మండలానికి చెందిన అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## టీ జి ఎస్ ఆర్ టి సి ఐటిఐ లో ప్రవేశాలు

జూన్ 23, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:గత 94 సంవత్సరాలుగా రవాణా రంగంలో అత్యుత్తమ సేవలందిస్తూ విశేష ప్రజాదరణ చూరగొన్న సంస్థ టీజీఎస్ ఆర్టిసి ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు చక్కటి శిక్షణ మరియు భవితను అందించాలని ఆశయంతో 2026 2027 సంవత్సరానికి సంబంధించి హనుమకొండ ములుగు రోడ్డులోని ఆరేపల్లి సమీపంలో ఉన్న టిజిఎస్ ఆర్టిసి జోనల్ స్టాఫ్ ట్రైనింగ్ సెంటర్లో గత అనేక సంవత్సరాల నుండి నడపబడుతున్న ఐటిఐ లో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డి .సైదులు ఒక ప్రకటనలో తెలియజేశారు.సంవత్సరాల కోర్సు, 4) మెయింటర్ 20 సీట్లు, 2 సంవత్సరాల కోర్సు అని అన్నారు93913 80093 , 98489 40182 ఫోన్ నెంబర్లకు కాల్ చేసి సంప్రదించవచ్చని తెలియజేశారు. పరిమిత సీట్లు మాత్రమే ఉన్నాయి అని, ప్రతి కోర్సు ఫీజు సంవత్సరానికి 16,500 మాత్రమే అని తెలియజేశారు. మీ భవిష్యత్తును టీజీఎస్ ఆర్టిసి ఐటిఐ శిక్షణ కళాశాలలో ప్రారంభించండి అని ప్రిన్సిపల్ డి. సైదులు తెలియజేశారు.

## యువత మత్తును వదిలి క్రీడల పై దృష్టి సారించాలి

కాజీపేట్ మండల్ జూన్23(ప్రభాతవార్త)

తెలంగాణ పోలీస్ శాఖ యొక్క ప్రత్యేక విభాగం టిజిఎన్ ఏబి(తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ .బ్యూరో)ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం జూన్ నెల 26 వ తారీఖు అంతర్జాతీయ మత్తు పదార్థాల నిర్మూలన అక్రమ రవాణా నిషేధ దినోత్సవం చేస్తున్న సందర్భంలో తెలంగాణ వ్యాప్తంగా మత్తు పదార్థాల వినియోగం పూర్తిగా నిషేధించడం కోసం జూన్ 22 నుండి జూన్ 26 వరకు మత్తు పదార్థాల వ్యతిరేక వారోత్సవాలు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో,నిర్వహించారు.ఇందులో భాగంగా ప్రతి రోజు మత్తు పదార్థాలను నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మంగళవారం రోజు కడిపికొండ రాజీవ్ గృహకల్ప వద్ద క్రీడా పోటీలు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి సెంట్రల్ జోన్ డిసిపి,ద ార.కవిత,ఏసిపి,కా జీపేట్,పింగిలి.ప్రశాంత్ రెడ్డి,దుర్గాభాయ్,దేశముఖ్ మహిళ ప్రాంగాణం ప్రిన్సిపాల్,జయశ్రీ హాజరు అయ్యారు.ఈ సందర్భంగా సెంట్రల్ జోన్ డిసిపి మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి,అనుముల.రేవంత్ రెడ్డి ఆశయం అయినా డ్రగ్స్ రహిత తెలంగాణ సాధించడమే లక్ష్యంగా తెలంగాణ పోలీస్ డీజీపీ,సి.వి ఆనంద్,ఐపీఎస్ సూచనలమేరకు వరంగల్ పోలీస్ కమిషనర్,సన్ ప్రీత్ సింగ్ ఆధ్వర్యంలో డ్రగ్స్ నిర్మూలననే లక్ష్యంగా పోలీస్ వ్యవస్థ పని చేస్తుంది.మత్తు పదార్థాల వలన కలిగే నష్టాలు వాటి వల్ల బాధ పడుతూ రెహబిలిటేషన్ సెంటర్ లో ఉన్న వారి గురించి వారి అనుభవాలను తెలిపింది. ఎవరైనా డ్రగ్స్ బారిన పడిన వాటిని అమ్మిన కొనుగోలు చేసిన ఎవరైనా వారి వద్ద ఉంచుకున్న వెంటనే 1908 నెంబర్ కు కాల్ చేసి తెలుపగలరు. మత్తు పదార్థాలు మన దేశంలో ఏవిధంగా వస్తున్నాయి. వాటిని ఏవిధంగా అరికట్టాలి అని తెలిపారు. ఎసిపి,ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ మన దేశంలో యువత మత్తు కు బానిసలు అయి తమ శక్తులను మర్చిపోతున్నారు.అని గతంలో దేశంలో ప్రపంచంలో ఉన్న అత్యున్నత సంస్థలకు నాయకత్వం వహిస్తున్న వ్యక్తులను గురించి తెలిపారు. కార్యక్రమం అనంతరం క్రీడలలో గెలిచిన వారికీ బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో మడికొండ పోలీస్ స్టేషన్ వరిధిలో ఉన్న, మడికొండ, కడివికొండ, బట్టుపల్లి, తరాలపల్లి,కుమ్మరిగూడెం,గ్రామాలనుండి సుమారు 300 మంది ప్రజలు మడికొండ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. మడికొండ లోని టీఎస్ డబ్ల్యూ.ఆర్.జె.సి స్కూల్లో పిల్లలకు మత్తు పదార్థాల నిర్మూలన కోసం పిల్లలకు అవగాహన కోసం ఎస్సెయ్ రైటింగ్,క్విజ్,స్పీచ్ వంటి కార్యక్రమాలు నిర్వహించారు.

# మాదకద్రవ్యాల నిర్మూలనకు విద్యార్థులే కీలకం

**- విద్యార్థుల్లో చైతన్యం పెంపొందించేందుకు పోటీలు**
**- యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలి**

**జనగామ టౌన్, జూన్ 23 ప్రభాతవార్త :**

అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమరవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జనగామ పట్టణంలోని ఏబీవీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అవగాహన కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. రెండవరోజు షెడ్యూల్‌లో భాగంగా ఎస్ఐలు రతీష్, భరత్ పోలీసుసిబ్బంది ఆధ్వర్యంలో విద్యార్థులకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, మత్తు పదార్థాల వినియోగం వ్యక్తిగత జీవితానికే కాకుండా కుటుంబం, సమాజం, దేశ భవిష్యత్తుపై కూడా తీవ్ర ప్రభావం చూపుతుందని వివరించారు. విద్యార్థులు తమ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. ఈసందర్భంగా విద్యార్థుల్లో చైతన్యం పెంపొందించే ఉద్దేశ్యంతో వ్యాసరచన, వక్తృత్వం, క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్ప్రభావాలపై తమ అభిప్రాయాలను వ్యక్తంచేశారు. పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందించారు. కార్యక్రమం ద్వారా విద్యార్థులు



మాదకద్రవ్యాల వినియోగం వల్ల వ్యక్తిగతంగా, కుటుంబపరంగా, సామాజికంగా కలిగే నష్టాలపై అవగాహన కల్పించడంతోపాటు మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రతీఒక్కరూ భాగస్వాములు కావాలని, అనుమానాస్పద కార్యకలాపాలపై పోలీసులకు సమాచారం అందించాలని పోలీసులు సూచించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సహకరించిన ఏబీవీ ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ కె. శ్రీనివాస్, జువాలజీ ప్రొఫెసర్ అనురాధ, పీడీ కల్యాణి, అధ్యాపక బృందానికి, సిబ్బందికి పోలీసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# కొడ్వటూరు సిద్దన్న కోడెమొక్కులు ఎటుపోయే..!?

**-కొత్తపాలకమండలి దృష్టి కోడెమొక్కులపై పడుతుందా..!**

**బచ్చన్నపేట, జూన్ 23 ప్రభాతవార్త :**

వేములవాడ రాజన్నకు కోడేమొక్కులు ఉంటే కొడవటూరు సిద్దన్నకు ఎందుకు ఉండవు..? అని ఒకప్పుడు భక్తులు గర్వంగా చెప్పుకునేవారు. కాలం మారిందో, ప్రచారం తగ్గిందో, లేక భక్తుల ఆచార వ్యవహారాలు మారిపోయాయో గానీ, ఒకప్పుడు కొడవటూరు సిద్ధులగుట్టలో సందడి చేసిన కోడేమొక్కులు ఇప్పుడు కనుమరుగైపోయినట్టుగా కనిపిస్తున్నాయి. కొన్ని దశాబ్దాలక్రితం శ్రీ సిద్ధేశ్వరస్వామి వారికి మొక్కు తీర్చుకునేందుకు భక్తులు కోడెలను సమర్పించడం ఆనవాయితీగా ఉండేది. ఉత్సవాల సమయంలో గుట్ట పరిసర ప్రాంతాలు కోడెలతో కళకళలాడేవని పెద్దలు గుర్తు చేస్తున్నారు. కానీ ప్రస్తుతం ఆ సాంప్రదాయం గురించి కొత్త తరానికి తెలియని పరిస్థితి నెలకొంది. దేవాలయానికి వచ్చే భక్తులసంఖ్య పెరుగుతున్నప్పటికీ, కోడేమొక్కుల సంప్రదాయం మాత్రం మెల్లమెల్లగా మరుగున పడిపోయిందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ప్రచారం లేకపోవడమే కారణమా... లేక ఆలయ నిర్వహణలో ఆ అంశంపై దృష్టి తగ్గిందా అనే ప్రశ్నలు భక్తుల్లో వ్యక్తమవుతున్నాయి. ఇటీవలే ఏర్పాటైన కొత్త పాలకమండలి ఆలయ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్న తరుణంలో సిద్ధన్నకు ప్రత్యేక గుర్తింపుగా నిలిచిన కోడేమొక్కుల సాంప్రదాయాన్ని పునరుద్ధరించేందుకు చర్యలు



తీసుకుంటుందా అనే ఆసక్తి నెలకొంది. "రాజన్న కోడేమొక్కులు రాష్ట్రవ్యాప్తంగా పేరు తెచ్చుకున్నాయి... సిద్దన్న కోడే మొక్కులు మాత్రం చరిత్ర పుటల్లోనే మిగిలిపోవాలా?" అని భక్తులు ప్రశ్నిస్తున్నారు. సంప్రదాయాలకు కొత్త ఊపిరి పోసి, సిద్ధులగుట్టకు ప్రత్యేకతను తిరిగి తీసుకురావాల్సిన బాధ్యత కొత్త పాలకమండలిపై ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. కోడేమొక్కుల ఘంటలు మళ్లీ మోగుతాయా... లేక సిద్దన్న కోడేమొక్కులు కేవలం జ్ఞాపకాలుగానే మిగిలిపోతాయా...అనేది కాలమే సమాధానం చెప్పాలి.

# జిల్లావ్యాప్తంగా పాఠశాలల బంద్ విజయవంతం

**జనగామ, జూన్ 23 ప్రభాతవార్త :**

జనగామ జిల్లా వ్యాప్తంగా ఏబీవీపీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన బంద్ విజయవంతమైంది. ఈసందర్భంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు మూసివేశారు. ఈసందర్భంగా ఏబీవీపీ జనగామ జిల్లా కన్వీనర్ గుంటుపల్లి కార్తిక్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వపాఠశాల విద్య నాశనమవుతున్నాయని, రాష్ట్రంలో ప్రవేట్ కార్పొరేట్ పాఠశాలలు రోజురోజుకు మితిమీరిపోతూ విద్యార్థులనుంచి అధికంగా ఫీజులువసూలు చేస్తూ నూతన విద్యహక్కుచట్టం తుంగలో తొక్కుతూ ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలు విచ్చలవిడిగా పట్టించుకోకుండా రాష్ట్రప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. ఈరాష్ట్రంలో ఎంఈఓ, డీఈఓ పోస్టులు వెంటనే భర్తీచేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేట్ కార్పొరేట్ పాఠశాలలు తొత్తుగామారి ప్రభుత్వ పాఠశాలవిద్యను గాలికి వదిలేసి ముఖ్యమంత్రి పాఠశాలవిద్యను నాశనం చేస్తున్నారని ఆరోపించారు. మొన్నటికి మొన్న ముఖ్యమంత్రి ప్రభుత్వ పాఠశాలల్లో కొద్దివాటిని మాత్రమే నిర్వహించడం జరుగుతుందనడం, దీని ద్వారా పేదవిద్యార్థులకు విద్య దూరమయ్యే అవకాశం ఉందన్నారు. అనంతరం రాష్ట్ర లాఫోరం కో-కన్వీనర్ తోట హృతిక్‌సాయి మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం విద్యావ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేస్తుందన్నారు. పేద మధ్యతరగతి విద్యార్థులు చదువుతున్నటువంటి ప్రభుత్వ పాఠశాలలపై కనీస శ్రద్ధ లేదన్నారు. పూర్తిగా కార్పొరేట్ పాఠశాలలకు కొమ్ము కాస్తూ విచ్చలవిడిగా ఆ పాఠశాలలు ఫీజుల దోపిడీ చేస్తున్న పాఠ్య పుస్తకాల దందా నడుపుతున్నా కనీసం పట్టించుకోని పరిస్థితులు




ఉన్నాయన్నారు. గురుకుల పరిస్థితి చూస్తుంటే నేడు ఎంతో దయనీయంగా ఉందన్నారు. వారికి పక్కా భవనాలు లేక ఎప్పుడు కూలుతాయో తెలవని పాతబంగ్లాలలో అద్దెకి తీసుకొని నడిపిస్తుంది ఈ ప్రభుత్వం అన్నారు. వెంటనే గురుకులాలకు పక్క భవనాలు నిర్మించాలని, అలాగే ఖాళీగా ఉన్న ఎంఈఓ, డీఈవో పోస్టుల భర్తీ చేయాలని, అలాగే పాఠశాలల్లో విద్యార్థులకు అన్నివసూలు సక్రమంగా కల్పించాలని డిమాండ్ చేశారు. లేనియెడల రాబోయే రోజులలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దేశగాని సాయి, వెలగల దుర్గ ప్రసాద్, రాహుల్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# హలో ఉపసర్పంచ్.. ఛలో హైదరాబాద్ వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

**జనగామ టౌన్, జూన్ 23 ప్రభాతవార్త :**

ఈనెల 25న హైదరాబాద్‌లో నిర్వహించనున్న హలో ఉపసర్పంచ్ - చలో హైదరాబాద్ ధర్నా కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను జనగామ జిల్లాకేంద్రంలో ఘనంగా ఆవిష్కరించారు. రాష్ట్రకార్యదర్శి చిన్నం బాలరాజు హాజర య్యారు గ్రామపంచాయతీల్లో ఉపసర్పంచ్‌లు, వార్డుసభ్యులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. ముఖ్యంగా ఉపసర్పంచ్‌ల చెక్‌పవర్‌ను తొలగిసారనే ప్రచారాన్ని ప్రభుత్వం వెంటనే ఖండించి స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఉపసర్పంచ్‌లకు నెలకు రూ. 5వేల గౌరవవేతనం,



వార్డు సభ్యులకు రూ. 3వేల గౌరవవేతనం మంజూరు చేయాలని, గ్రామపంచాయతీల పరిధిలో చేపట్టే అభివృద్ధిపనుల శిలాఫలకాలపై ఉపసర్పంచ్‌లు, వార్డుసభ్యుల పేర్లను కూడా తప్పనిసరిగా పొందుపరచాలని కోరారు. జనగామ జిల్లా ఉపసర్పంచ్‌లఫోరం అధ్యక్షులు పండుగహరీష్ ముదిరాజ్ మాట్లాడుతూ ఈనెల 25న హైదరాబాద్‌లో నిర్వహించనున్న ధర్నా కార్యక్రమా నికి జిల్లాలోని ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులు భారీసంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లాఉపాధ్యక్షులు కొర్ర శంకర్‌నాయక్, దేవరుప్పుల మండల అధ్యక్షులు జోగుఅనిల్, బచ్చన్నపేట మండల అధ్యక్షులు తాడెంనరేందర్, జిల్లా కోశాధికారి మేడబోయిన నవీన్, గంగాపురం ఉపసర్పంచ్ కుమారస్వామి, మరిగడి బాల్నే వెంకట్‌రాజ్, పెద్దతండా ఉపసర్పంచ్ గుగులోతు రాజు, చిలువేరు మహేందర్, లక్ష్మీనారాయణ, మామిడాల ప్రభాకర్, చల్లా కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

## జనగామ వార్త



# ఘనంగా విత్తన మేళా

**కొడకండ్ల, జూన్ 23 ప్రభాతవార్త :**



కొడకండ్ల మండలంలోని ఏడునూతుల గ్రామంలోని రైతువేదికలో మంగళవారం వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో విత్తనమేళా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన స్థానిక సర్పంచ్ ఉమారాణి విత్తన మేళాను ప్రారంభించారు. మండల వ్యవసాయ అధికారి కె. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చే సన్నరకాల బోనస్ పొందడానికి రైతులందరూ సన్నరకం వరి వంగడాలనే సాగుచేయాలని సూచించారు. ముఖ్యంగా మార్కెట్లో మంచి డిమాండ్ ఉన్న బిపిటి 5204, ఆర్ఎన్ఆర్ 15048 (తెలంగాణ సోనా), కేఎన్ఎం 1638, కేఎన్ఎం 7715, డబ్ల్యూజీఎల్ 44, జైశ్రీరామ్, హెచ్.ఎమ్.టి సోనా వంటి సన్న రకాలను ఈ వానాకాలం సీజన్‌లో సాగుచేసి ఆర్థికంగా లబ్ధిపొందాలని సూచించారు. వ్యవసాయరంగంలో వస్తున్న సరికొత్త సాంకేతికతపై రైతులకు అవగాహన కల్పించారు. సంప్రదాయ ఎరువుల వాడకాన్ని తగ్గించి, పెట్టుబడి ఖర్చు ఆదాచేసే నానో యూరియా నానో డీఏపీల ప్రయోజనాలను వివరించారు. ఇవి పంటకు వేగంగా పోషకాలను అందించి, భూసారాన్ని కాపాడటమే కాకుండా దిగుబడిని పెంచుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక సరితకుమారి, ప్రియాంక ఏఈఓలు ,కృష్ణ వేణి, మాక్స్ రైతు సేవకేంద్రం నిర్వాహకులు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలని వినతి

**బచ్చన్నపేట, జూన్ 23 ప్రభాతవార్త :**



అంగన్వాడీ కేంద్రాల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ అనుబంధ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్, మహాత్మాగాంధీ విగ్రహాలకు పూలమాలలువేసి వినతిపత్రాలు సమర్పించారు. ప్రీప్రైమరీ పీఎంశ్రీ కేంద్రాలను రద్దుచేసి అంగన్వాడీ కేంద్రాలకు అప్పగించాలని, ప్రతి నెల 1వ తేదీన వేతనాలు చెల్లించాలని, ఖాళీ పోస్టులు భర్తీచేయాలని, పెండింగ్ బకాయిలు విడుదల చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లాకార్యదర్శి మాటూరి అంజుమ్, మండల అధ్యక్షురాలు గంధ మల్లజ్యోతి, సెక్టార్ లీడర్లు శ్యామల, విజయలక్ష్మి పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ పై మండలస్థాయి శిక్షణ

**తరిగొప్పుల, జూన్ 23 ప్రభాతవార్త :**

ఈనెల 25నుండి జూలై 24వరకు తరిగొప్పుల మండలవ్యాప్తంగా చేపట్టనున్న ప్రత్యేక సమగ్రఓటర్ల జాబితా సవరణ సర్ (ఎస్ఐఆర్)ప్రక్రియపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వ బాలుర పాఠశాలలో తహసీల్దార్ మోసిన్ ఆధ్వర్యంలో మండలస్థాయి శిక్షణకార్యశాల నిర్వహించారు. మాస్టర్ ట్రైనర్ వై. నరేందర్, ఎస్. ఏఈ శిక్షణకు రిసోర్స్ పర్సన్‌గా సర్ యొక్క ప్రాముఖ్యత, లక్ష్యాలు, కాలపట్టికను వివరిస్తూ, గణనఫారాల ఏన్యుమరేషన్ ఫామ్స్ నింపేపద్ధతి, అవసరమైన వయస్సు, అడ్రస్ ధృవపత్రాలు, ఇంటింటి సర్వేవిధానం, గరుడ యాప్, ఈఆర్ఓ నెట్ పోర్టల్ వినియోగం, మృతి చెందిన, షిఫ్ట్ అయిన డూప్లికేట్ ఓటర్ల తొలగింపు, కొత్త ఓటర్ల నమోదు, దరఖాస్తులు అభ్యంతరాల పరిష్కార విధానంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌తో పాటు ప్రాక్టికల్ డెమో ఇచ్చారు. ఈసందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ సర్ అనేది ప్రజాస్వామ్యానికి మూలస్తంభం అయిన ఓటరు జాబితాను దోషరహితంగా తయారు చేసే ప్రక్రియ అని, బి ఎల్ ఓ లు పార్టీలకు అతీతంగా, నిష్పక్షపాతంగా ప్రతి ఇంటిని వంద శాతం కవర్ చేయాలని, బి ఎల్ ఏ లు సహకరించి పారదర్శకతకు భరోసా ఇవ్వాలన్నారు. శిక్షణలో పోలింగ్ కేంద్రాల బూత్ లెవల్ అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్లు, సూపర్వైజర్లు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

# గిరిజనులపై అక్రమ కేసులు పెట్టించిన ఎమ్మెల్యే

నర్సంపేట, జూన్ 23, ప్రభాతవార్త

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మధవరెడ్డి అమాయక గిరిజనులపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపారని బీఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఈర్ల నర్సింహరాములు అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకుల దాడిలో తీవ్రంగా గాయపడి, అక్రమ కేసులతో జైలుపాలైన ఇప్పల్ తండ ఏజెన్సీ గిరిజనులకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఇప్పల్‌తండ గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ శీతల భవాని అమ్మవారి పవిత్ర పండుగ జరుపుకునే స్థలంలో విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణం చేపడితే తమ సాంప్రదాయాలు దెబ్బతింటాయని గ్రామస్తులు, తండా పెద్దలు అభ్యంతరం తెలిపారు. శాంతియుతంగా చర్చించేందుకు స్థానిక కాంగ్రెస్ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని



కలిసేందుకు వెళ్లిన గిరిజనులపై ఆయన అనుచరులైన కాంగ్రెస్ నాయకులు దారుణంగా దాడి చేశారన్నారు. గిరిజనుల సంక్షేమం చూడవలసిన ప్రజాప్రతినిధే వారిపై కక్ష కట్టడం దుర్మార్గం. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తన అధికారాన్ని, పోలీసు వ్యవస్థను అడ్డుపెట్టుకొని, దాడికి గురైన అమాయక గిరిజనులపైనే అక్రమంగా కేసులు బనాయించి జైలుకు పంపారన్నారు. ఇది నీచాతినీచమైన చర్యన్నారు. దాడి చేసిన కాంగ్రెస్ నాయకులను వదిలేసి, దెబ్బలు తిన్న బాధితులపైనే కేసులు నమోదు చేయడం పోలీసుల పక్షపాతానికి నిదర్శనం. ఎమ్మెల్యే ఒత్తిడితో పోలీసులు గిరిజనులను రోజూ వేధింపులకు గురిచేస్తున్నారు.

ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి భూక్య వీరన్న, మండల కమిటీ ఉప అధ్యక్షుడు అల్లి రవి, నాయకులు బుర్ర ఆనంద్, ఇప్పల్ తండా ఉపసర్పంచ్ ధారావత్ సురేందర్, మాజీ సర్పంచ్ బానోత్, సుజాత మాజీ వార్డ్ మెంబర్ జాటూత్ రవి, ధారావత్ పాండా అశోక్, బుచ్చు, శీను, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గూటికి తెలంగాణ ఉద్యమకారుడు

నల్లబెల్లి, జూన్ 23, ప్రభాతవార్త

మండల కేంద్రానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, భారతీయ జనతా పార్టీ మాజీ మండల ఉపాధ్యక్షుడు వేముల రాజు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ గూటిలోకి చేరారు. ఈ సందర్భంగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వేముల రాజు మాట్లాడుతూ ఆనాడు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మాలి తొలి దశ ఉద్యమాలను గమనించిన కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఉద్యమ పార్టీ పేరుతో బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ ముఖ్యమంత్రిగా నియంతృత్వ పాలన కొనసాగిస్తూ పది సంవత్సరాలు ఉద్యమకారుల జీవితాలను నిర్వీర్యం చేశాడని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి సందర్భాలను చూసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చలించిపోయి నేడు తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో ముందు తెలంగాణ ఉద్యమకారులకు ఆత్మగౌరవంతో బతికే విధంగా అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామని



హామీ ఇచ్చి అభివృద్ధి బాటలు వేస్తున్నాడని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పాలన చూసి బలపరుస్తున్నారని తెలంగాణ రాష్ట్రం సమగ్ర అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని గమనించి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తూ కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే దొంతి మాట్లాడుతూ పేద ప్రజల పక్షాన ఉండే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకోవడం తన బాధ్యతని ఆయన పేర్కొన్నారు. సంక్షేమ పథకాల అమలు పేద ప్రజల పక్షపాతిగా ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు బలపరిస్తున్నారని దీనికి నిదర్శనమే అన్ని వర్గాలు పార్టీలకు సంబంధించిన నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరడమే అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు బత్తిని మహేష్ మండల సీనియర్ నాయకుడు భక్తిని మల్లయ్య మామిండ్ల ఐలయ్య మాజీ ఎంపీటీసీ మైనాల వీరస్వామి స్థానిక వార్డు సభ్యులు మానపల్లి అఖిల్ నాయకులు గాజు బిక్షపతి భూస కుమారస్వామి కోదూరు సిద్ధు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అన్యాక్రాంతమవుతున్న గ్రీన్ ల్యాండ్ స్థలాలు

నర్సంపేట, జూన్ 23, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణంలో గ్రీన్లాండ్ స్థలాలు రోజురోజుకు అన్యాక్రాంతమవుతున్నాయని ఆ భూములను రక్షించడంలో నర్సంపేట మున్సిపల్ అధికారులు ఘోర వైఫల్యం చెందారని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగల రాగసుధ, నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి ఆరోపించారు. మంగళవారం గ్రీన్లాండ్ స్థలాలను కాపాడాలని ఆట్టి స్థలాలను కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎంసిపిఐ (యు) నర్సంపేట డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నర్సంపేట మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలోని కాకతీయ కాలేజీ వెనకాల ఉన్న 30 గుంటల గ్రీన్ ల్యాండ్ స్థలం ఆక్రమణకు గురైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంకా నర్సంపేట పట్టణంలో అనేక చోట్ల గ్రీన్లాండ్ స్థలాలు ఆక్రమణకు గురయ్యాయని, నిలువ నీడలేని పేదలు ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకుంటే దౌర్జన్యంగా



నిర్బంధకాండ కొనసాగించి నిరుపేదల పై కేసులు పెట్టిన అధికారులు, బడాబాబులు కబ్జా చేస్తే ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు. గ్రీన్ ల్యాండ్ స్థలాలను ఆక్రమిస్తూ టౌన్ ప్లానింగ్ అధికారుల అనుమతులు లేకుండానే ఇష్టానుసారంగా నిర్మాణాలు కొనసాగిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తమ పార్టీ ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ టౌన్ కమిటీ సభ్యులు కల్లేపల్లి రాకేష్, పుట్టపాక సునీత, గడ్డం స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## ఓటరు జాబిత సవరణకు ప్రతి ఓటరు సహకరించాలి

## -ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



నర్సంపేట, జూన్ 23, ప్రభాతవార్త

ఓటరు జాబిత ప్రత్యేక సమగ్ర సవరణకు ప్రతి ఓటరు సహకరించాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మంగళవారం నియోజకవర్గం పరిధిలోని 283 బూత్ లెవెల్ ఏజెంట్లకు ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా మొదటి, రెండవ విడత జరిగిన ప్రక్రియలో అనేక మంది కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరులఓట్లను తొలగించారని అన్నారు. మన రాష్ట్రంలో ఆ పరిస్థితి రాకుండా పీసీసీ ఆదేశానుసారం ప్రతీ నియోజకవర్గంలో బూత్ లెవెల్ ఏజెంట్లకు ప్రత్యేక అవగాహన ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో మనం ప్రస్తుతం చేస్తున్న సమగ్ర జాబితానే ప్రదానం కానుందని అన్నారు. బూత్ లెవెల్ ఏజెంట్లకు ఈ కార్యక్రమం అత్యంత కీలకం అని , వారి ఈ నెల రోజులు శాయశక్తులా కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా నాయకులు డాక్టర్ అనిల్ కుమార్ ఎస్ఐఆర్ ప్రక్రియపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా బూత్ లెవెల్ ఏజెంట్లు, ముఖ్య నాయకులకు పలు అంశాలపై సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ హరీశ్ రెడ్డి, కిసాన్ సెల్ జిలా అధ్యక్షుడు దేవేందర్ రావు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు పార్వతమ్మ, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు తిరుపతి, పీఏసీఎస్ చైర్మన్ రమణా రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ యాకూబ్ రెడ్డి, మాజీ మునిసిపల్ ఫ్లోర్ లీడర్ సాంబయ్య, అన్ని మండలాల అధ్యక్షులు ,కౌన్సిలర్లు, సర్పంచులు పాల్గొన్నారు.

## ఛలో కొడంగల్ ర్యాలీని విజయవంతం చేయాలి



నెక్కొండ, జూన్ 23, ప్రభాతవార్త

తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియను చేపట్టిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ ఈ నెల 28న నిర్వహించనున్న చలో కొడంగల్ భారీ ర్యాలీని విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నెక్కొండ మండల అధ్యక్షుడు కొత్త సంపత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం ఉదయం 11 గంటలకు చేవెళ్ల వెంకటేశ్వరస్వామి ఆలయం నుంచి కొడంగల్ వరకు ఈ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన నిజమైన ఉద్యమకారుల వివరాలను ప్రభుత్వం త్వరితగతిన గుర్తించి నివేదికను అందించాలని ఆయన కోరారు. ఉద్యమకారుల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు ప్రక్రియను ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. నెక్కొండ మండలంలోని ప్రతి తెలంగాణ ఉద్యమకారుడు ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాదాసు యాకయ్య, అల్లి యాదగిరి, పరకాల బిక్షపతి, కొమ్ముల కందిక వెంకన్న తదితర ఉద్యమకారులు పాల్గొన్నారు.

# 26న హైదరాబాద్ లో రాష్ట్ర పద్మశాలి ఉద్యోగుల సంఘం రాష్ట్ర సదస్సు

గణపురం,జూన్ 23,(ప్రభాత వార్త),

గణపురం మండలం చెల్పూర్ కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా పద్మశాలి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలోతెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఈగ వెంకటేశ్వర్లు గారి సమన్వయంతో ఈ నెల 26 న హైదరాబాద్ ఎల్బీనగర్ లో గల స్వాకుల శాలి సమాజ భవనంలో తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం రాష్ట్ర సదస్సు నిర్వహించను న్నట్టు జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్ తెలిపారు. రాష్ట్ర సదస్సు కు



సంబంధించిన వాల్ పోస్టర్ ను సోమవారం రోజున జిల్లాలో ఆవిష్కరించారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో చేపడుతున్న వివిధ కార్యక్రమాలు , ఉద్యోగుల సంక్షేమం, పద్మశాలి ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కార మార్గాలు, సామాజిక సేవ కార్యక్రమాలు, సంఘం భవిష్యత్ కార్యాచరణ తదితర అంశాలపై సదస్సులో విస్తృతంగా చర్చించనున్నట్లు తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి జిల్లాలోని పద్మశాలి ఉద్యోగులందరూ పెద్ద సంఖ్యలో హాజరై రాష్ట్ర సదస్సును విజయ వంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమములో కోశాధికారి వంగ కుమారస్వామి, ఉపాధ్యక్షులు మంచికట్ల శకుంతల దేవి, దుంప రాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీ తుల శ్రీనివాస్, కార్య వర్గ సభ్యులు మిట్టపల్లి మనోజ్ఞ, నాగుల మహేందర్, సభ్యులు రీ. రాజ్ కుమార్, లక్ష్మణ్,వెంకటేశ్వర్లు సున్న ,శంకరయ్య, జగదీష్ తదితరులు హాజరయ్యారు.

# బొగ్గు చోరీ ఆరోపణలు అవాస్తవం

**టిఆర్ఎస్, బీజేపీల**

**కుట్రలు బట్టబయలు**

**సింగరేణిని పదేళ్లు లూటీ చేసిన**

**గులాబీ దొంగలకు బొగ్గుపై**

**మాట్లాడే అర్హత లేదు**

**- సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్**

**జోగ బుచ్చయ్య ఆగ్రహం**

భూపాలపల్లి, జూన్ 23, ప్రభాతవార్త

భూపాలపల్లి సింగరేణి సంస్థను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేయడమే లక్ష్యంగా టిఆర్ఎస్, బీజేపీ పార్టీలు కలిసి ఆడుతున్న మైండ్ గేమ్స్, అబద్ధాల రాజకీయం పూర్తిగా బట్టబయలయ్యిందని ఐ ఎన్ టి యు సి సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ జోగ బుచ్చయ్య తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సింగరేణిలో 40 లక్షల టన్నుల బొగ్గు మాయమైందంటూ కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి రాసిన లేఖ కేవలం రాజకీయ కక్షతో కూడినదేనని యాజమాన్యం అధికారికంగా విడుదల చేసిన ప్రకటనతో స్పష్టమైందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా సింగరేణి ఉన్నతాధికారులు స్పష్టం చేసిన అధికారిక వాస్తవాలను జోగ బుచ్చయ్య



మీడియాకు వెల్లడిస్తూ, సంస్థలో సుమారు 85 శాతం బొగ్గు రవాణా రైల్వే మార్గం ద్వారా, మిగిలిన 15 శాతం రోడ్డు మార్గం ద్వారా అత్యంత పారదర్శకంగా, శాప్ మరియు కోల్ నెట్, ఆన్‌లైన్ వ్యవస్థల నిరంతర పర్యవేక్షణలో జరుగుతోందని స్పష్టం చేశారు. రోడ్డు మార్గంలో వెళ్లే ప్రతి వాహనం ఎలక్ట్రానిక్ వెయిబ్రిడ్జ్ వద్ద తప్పనిసరిగా తూకం వేయబడుతుందని, ఆర్ ఎఫ్ ఐ డి బూమ్ బ్యారియర్లు, జీపీఎస్ ట్రాకింగ్, జియోఫెన్సింగ్ వ్యవస్థల ద్వారా వాహనాల కదలికలపై రియల్ టైమ్‌లో నిఘా ఉంటుందని పేర్కొన్నారు. దీనికి తోడు గనులు, కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్లు, వెయిబ్రిడ్జ్‌లు, రైల్వే సైడింగ్‌లు, స్టాక్ యార్డుల వద్ద సీసీ కెమెరాలు, ఆర్ ఎఫ్ ఐ డి వ్యవస్థలతో పాటు సింగరేణి సెక్యూరిటీ, ఫ్లయింగ్ స్క్వాడ్లు, టాస్క్‌ఫోర్స్ భద్రతా సిబ్బంది 24 గంటలూ నిరంతరం పర్యవేక్షణ మరియు ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఇంత పకడ్బందీ బహుళస్థాయి భద్రతా వ్యవస్థల మధ్య బొగ్గు చోరీ జరగడం అసాధ్యమని యాజమాన్యం తేల్చి చెప్పిన తర్వాత కూడా టిఆర్ఎస్, బీజేపీలు దుష్ప్రచారం చేయడం సిగ్గుచేటని ఆయన దుయ్యబట్టారు. గత టిఆర్ఎస్ పాలనపై జోగ బుచ్చయ్య తీవ్రమైన ప్రశ్నలు సంధిస్తూ, గత టిఆర్ఎస్ హయాంలో సింగరేణి సంపాదించిన వేల కోట్ల రూపాయల సొంత నిధులను కాళేశ్వరం లాంటి ఇతర అవసరాలకు అక్రమంగా మళ్లించి సంస్థను అప్పులపాలు చేసింది టిఆర్ఎస్ నాయకులు కాదా అని నిలదీశారు. గడిచిన పదేళ్లలో కార్మికులు తమ న్యాయమైన హక్కుల కోసం సమ్మె నోటీసు ఇస్తే, ఎస్మా చట్టాన్ని ప్రయోగించి, కార్మిక సంఘాల గొంతు నొక్కిన చరిత్ర టిఆర్ఎస్ పార్టీదేనని మండిపడ్డారు. సింగరేణి సంస్థలో కేంద్ర ప్రభుత్వానికి 49 శాతం వాటా ఉన్నప్పటికీ, తన సొంత శాఖ పరిధిలోని నిఘా వ్యవస్థపై కనీస అవగాహన లేకుండా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బాధ్యతారాహిత్యంగా లేఖ రాశారని, సింగరేణి ఆర్థికంగా బలహీనపడిందని చూపించి, బొగ్గు గనులను కార్పొరేట్ మిత్రులకు కట్టబెట్టాలనే బీజేపీ ప్రైవేటీకరణ కుట్రలకు టిఆర్ఎస్ వత్తాసు పలుకుతోందని ఆరోపించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సింగరేణిని లాభాల బాటలో నడిపిస్తూ, కార్మికుల సంక్షేమానికి సంపూర్ణంగా కట్టుబడి ఉందని జోగా బుచ్చయ్య స్పష్టం చేశారు. ఇప్పటికైనా ప్రతిపక్షాలు తమ అసత్య ప్రచారాలను ఆపకపోతే సింగరేణి కార్మికులు టిఆర్ఎస్ లూటీగాళ్లను బొగ్గు గనుల సాక్షిగా తరిమితరిమి కొడతారని జోగ బుచ్చయ్య గట్టిగా హెచ్చరించారు.

# తహసీల్దార్ కారును ఢీకొట్టిన ట్రాక్టర్

**కారు డ్రైవర్ సమయస్ఫూర్తితో**

**తప్పిన ఘోర ప్రమాదం**

**తహసీల్దార్ హేమ, సిబ్బంది**

**సురక్షితం;కారు ధ్వంసం**

గణపురం,జూన్ 23, ప్రభాత వార్త,

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించే అధికారిక సమీక్షా సమావేశానికి హాజరయ్యేందుకు వెళ్తున్న కొత్తపల్లి గోరి తహసీల్దార్ కారుకు తృటిలో ఘోర ప్రమాదం తప్పింది. సోమవారం సాయంత్రం సుమారు 3:30 గంటల ప్రాంతంలో కర్కపల్లి గ్రామ శివారులోని సిమెంట్ ఇటుకల ఫ్యాక్టరీ (బ్రిక్స్ ఫ్యాక్టరీ) సమీపంలో ఈ రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. స్థానికులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం కొత్తపల్లి గోరి తహసీల్దార్ హేమ తన సిబ్బందితో కలిసి కలెక్టర్ కార్యాలయ మీటింగ్‌కు కారులో బయలుదేరారు. ఆ సమయంలో కారులో తహసీల్దార్‌తో పాటు



జూనియర్ అసిస్టెంట్ రాజయ్య, విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్ (వి ఆర్ ఏ) బింగి నర్సింహా స్వామి ప్రయాణిస్తున్నారు. కారును ప్రభుత్వ డ్రైవర్ గొడుగు సతీష్ కార్ నడుపుతున్నారు. గణపురం మండలం కర్కపల్లి వద్ద గల మహేందర్ అనే వ్యక్తికి చెందిన సిమెంట్ ఇటుకల ఫ్యాక్టరీ ప్రాంతానికి చేరుకోగానే, ఒక్కసారిగా ఒక ట్రాక్టర్ అతివేగంగా, నిర్లక్ష్యంగా దూసుకువచ్చి తహసీల్దార్ వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. ప్రమాదం జరిగిన వెంటనే క్షణాల వ్యవధిలో తహసీల్దార్ కారు డ్రైవర్ గొడుగు సతీష్ అత్యంత సమయస్ఫూర్తితో, అప్రమత్తంగా వ్యవహరించి వాహనాన్ని పక్కకు నియంత్రించారు. డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించడం వల్ల కారు లోపల ఉన్న తహసీల్దార్ హేమ, జూనియర్ అసిస్టెంట్ రాజయ్య, వీఆర్ఏ నర్సింహా స్వామి ఎలాంటి గాయాలు కాకుండా ప్రాణాపాయం నుండి తృటిలో బయటపడ్డారు. అయితే, ట్రాక్టర్ బలంగా ఢీకొనడం వల్ల తహసీల్దార్ అధికారిక కారు ఒకవైపు ఉన్న డోర్లు (తలుపులు) పూర్తిగా నలిగిపోయి తీవ్రంగా ధ్వంసమయ్యాయి. ప్రమాదానికి కారణమైన ట్రాక్టర్ డ్రైవర్‌ను జర్పుల శ్రీధర్‌గా గుర్తించారు. ఈ ఘటనపై తాసిల్దార్ హేమ పోలీసులకు సమాచారం అందించి గణపురం ఎస్సై కి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. తహసీల్దార్ సిబ్బంది ఇచ్చిన ఫిర్యాదు మేరకు ట్రాక్టర్ డ్రైవర్ జర్పుల శ్రీధర్‌పై నిర్లక్ష్యంగా వాహనం నడిపినందుకు కేసు నమోదు చేసి, దర్యాప్తు జరుపుతున్నారు. తహసీల్దార్ కారుకు ప్రమాదం జరిగిందన్న విషయం తెలియడంతో తోటి రెవెన్యూ అధికారులు, సిబ్బంది తీవ్ర ఆందోళనకు గురయ్యారు, అయితే అందరూ క్షేమంగా బయటపడటంతో ఊపిరి పీల్చుకున్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**టేకుమట్ల ఎస్సై జి అమూల్య**

టేకుమట్ల జూన్ 23 ప్రభాతవార్త:



టేకుమట్ల మండలం ను డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని. టేకుమట్ల ఎస్సై జి అమూల్య పిలుపునిచ్చారు. మంగళవారం టేకుమట్ల మండల కేంద్రంలోని అంకు షాపూర్ గ్రామ శివారులోని కస్తూరి గాంధీ బాలికల విద్యాలయంలో ఎస్ ఓ స్వప్న ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి టేకుమట్ల ఎస్సై జి అమూల్య ముఖ్య అతిథులుగా హాజరై. విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన పోటీ పరీక్షలు నిర్వహించి. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మాదక ద్రవ్యాల పై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నేటి బాల బాలికలు దేశానికి వెన్నుముక, భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాలు వాడడం వల్ల ఏకాగ్రత లోపించి, ప్రవర్తనలో మార్పులు రావడం, జ్ఞాపక శక్తి తగ్గడం చివరకు ప్రాణాలకే ప్రమాదం వాటిల్లో అవకాశం ఉంటుందన్నారు. మాదకద్రవ్యాలు అమ్మడం, వాడడం నేరమన్నారు. మండలంలో ఎవరైనా అమ్మిన, వాడకం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పు అని ఎస్సై జి అమూల్య హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ మహేందర్, దినేష్, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అందుబాటులో వరి సన్నరకం విత్తనాలు

టేకుమట్ల జూన్ 23 ప్రభాతవార్త:



టేకుమట్ల మండల కేంద్రంలోని రైతు వేదికలో వరి సన్న రకం విత్తనాలు అందుబాటులో ఉన్నాయని. మండల వ్యవసాయ అధికారిని కళ్యాణి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. టేకుమట రైతు వేదికలో బిపిటి 5204, జైశ్రీరామ్, కేఎన్ఎమ్ 1638, హెచ్ఎంటి, సోనా, కేఎన్ఎ 7715, డబ్ల్యూ జి ఎల్ 44, ఆర్ ఎన్ ఆర్ 15048, ఏడు రకాల సన్నవరి విత్తనాలు ఉన్నాయని తెలిపారు. అత్యుత్తమ రుచి, దిగుబడి సామర్థం మార్కెట్ డిమాండ్ ఉన్న రకాలు రైతులు సాగు చేసి బోనస్ పొందాలని రైతులకు సూచించారు. రైతులు బిల్లు తప్పనిసరిగా తీసుకొని, పంటకాలం పూర్తయ్యే వరకు భద్రపరుచుకోవాలి. రైతులకు ఫెర్టిలైజర్ మొబైల్ యాప్ పై నానో యూరియా వాడకంపై అవగాహన కల్పించారు. మొబైల్ నెంబర్ సరిగా లేని రైతులు వ్యవసాయ విస్తీరణ అధికారుల వద్ద మొబైల్ నెంబర్ అప్డేట్ చేసుకోని. యూరియా బుకింగ్ చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టేకుమట్ల గ్రామ సర్పంచి మాట్ల శ్రీనివాస్, ఏ ఈ ఓ లు యం రాహుల్, ఏ అరుణ్, జి కళ్యాణి, పి నాగరాణి, విత్తన డీలర్లు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# విత్తనమేళాను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**-ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్**

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:

రైతు శ్రేయస్సు దిశగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న విత్తనమేళాను ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ అన్నారు. మంగళవారం స్థానిక రైతువేదికలో ఏర్పాటు చేసిన విత్తనమేళాలో పాల్గొని రైతులకు విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించి ప్రోత్సహించడానికి బిపిటి5204, కెఎన్ఎం,



ఆర్ఎన్ఆర్15048, 1638, కెఎన్ఎం 7715, డబ్ల్యుజిఎల్44, జైశ్రీరామ్, హెచ్ఎంటి సోనా రకాలను రైతువేదికల్లో అందుబాటులో ఉంచడం జరుగుతుందని రైతులు అవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు. అదేవిధంగా రైతులు యూరియా వాడకాన్ని తగ్గించి నానో యూరియా, నానో డిఎపి, సేంద్రియ ఎరువులను వాడి నాణ్యమైన దిగుబడులను పొందాలన్నారు. రైతులు పంటవ్యర్థాలను కాల్చవద్దని దీని ద్వారా భూమిలో మేలు చేసే వానపాము, సూక్ష్మజీవులు నశించి భూసారం నశిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జ్యోతి, ఏడిఏ శ్రీనివాసరావు, ఏవో తిరుపతిరెడ్డి, కౌన్సిలర్లు శివ, చిదిరాల అరుణజ్ఞానేశ్వర్, మాధవి, వినయ్, ఏఈవోలు లయ, సరిత, పున్నమి, రైతులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటిలో ఇండ్లకు ఇంటి నెంబర్లు ఇవ్వాలి

మహబూబాబాద్ టౌన్, జూన్23,ప్రభాతవార్త:



మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలో ఇల్లు కట్టుకున్న ప్రతి ఒక్కరికి ఇంటి నెంబర్లు ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం నాయకులతో కలసి మున్సిపాలిటి కార్యాలయం ఎదురుగా ధర్నా నిర్వహించి మున్సిపల్ చైర్‌పర్సన్ జ్యోతి, కమిషనర్ వినోద్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటి పరిధిలోని శివారు కాలనీల్లో వేలాది మందికి ఇంటి నెంబర్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గత ప్రభుత్వం పదేండ్లు అధికారంలో ఉండి ఇంటి నెంబర్లు ఇవ్వకుండా మొండిచేయి చూపించారని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడిచినా ఇంటి నెంబర్లు ఇవ్వలేదని తక్షణమే ఇల్లు నిర్మించుకున్న వారందరికి ఇంటి నెంబర్లు ఇవ్వాలని లేనియెడల పెద్దఎత్తున ఆందోళన చేస్తామన్నారు. పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, మున్సిపల్ వైస్‌చైర్మన్ సూర్నపు సోమయ్య, రాజమౌళి, సీతారాంనాయక్, రాజు, నాగన్న, భాగ్యమ్మ, శ్రీనివాస్, సుధాకర్, రజాక్, మహేందర్, ఉపేంద్ర, కళావతి, సైదులు, శ్రీనివాస్, దేవేందర్, వెంకన్న, కిరణ్, సారయ్య, ప్రకాష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రవేశాలకై విస్తృత ప్రచారం

బయ్యారం, జూన్23,ప్రభాతవార్త:

బయ్యారం మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు ఈ విద్యాసంవత్సరంలో అధ్యాపకులను పెంచేందుకు గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. పదోవ తరగతి విద్యార్థులను లక్ష్యంగా చేసుకొని వారి ఇళ్ల వద్దకు వెళ్లి తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నారు. కాలేజిలో అడ్మిషన్ తీసుకున్న విద్యార్థినిలకు ఉచిత హాస్టల్, భోజన వసతి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. కళాశాలలో ప్రభుత్వం కల్పిస్తున్న విద్యాసదుపాయాలు, పాఠ్యపుస్తకాలు, అనుభజ్ఞులైన అధ్యాపకులచే బోధన, ఇతర సౌకర్యాల గురించి వివరించారు. నేటి వరకు 35మంది విద్యార్థులు కళాశాలలో కళాశాలలో ప్రవేశాలు పొందినట్లు ప్రిన్సిపల్ రాజమణి తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరిన బాలికలకు పోస్ట్‌మెట్రిక్ బాలికల వసతి గృహంలో ఉచిత హాస్టల్ సదుపాయాన్ని వినియోగించుకొని ఉన్నత విద్యను అభ్యసించాలని ప్రిన్సిపల్ విద్యార్థినిలను కోరారు. అధ్యాపకులు సంతోష్, భాస్కర్, బాబులాల్, రాజు పాల్గొన్నారు.



## రైతువేధికల్లో ఘనంగా ప్రారంభమైన విత్తనమేళా

**-మండల వ్యవసాయ అధికారి రాజు**

బయ్యారం, జూన్23,ప్రభాతవార్త:



బయ్యారం మండలంలోని రైతువేదికలో వానాకాలం సాగుకు అవసరమైన విత్తనాల విక్రయాల కోసం మండల వ్యవసాయ అధికారి కే.రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విత్తన మేళా కార్యక్రమాన్ని ఆయా గ్రామాల సర్పంచ్‌లు ఘనంగా ప్రారంభించారు. బయ్యారం రైతువేదికలో నిర్వహించిన విత్తన మేళాను బయ్యారం సర్పంచ్ శాంతికిషన్ నాయక్, జగ్గుతండాలో సర్పంచ్ బొల్లి జయంతివెంకటకృష్ణ ప్రారంభించి రైతులకు విత్తనాలు పంపిణీ చేశారు. రామచంద్రాపురం రైతువేదికలో ఏర్పాటు చేసిన విత్తన మేళాను సర్పంచ్ గుగులోతు వనితమంగీలాల్, కొత్తపేట రైతువేదికలో సింగారం సర్పంచ్ సపావత్ సరస్వతిరాందాస్ ప్రారంభించి రైతులకు విత్తనాలు పంపిణీ చేశారు. పలువురు రైతులు విత్తనాలు కొనుగోలు చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ నెల 30వరకు కొనసాగుతుందని రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏవో రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.

## గార్లలో ప్రారంభమైన విత్తనమేళా



గార్ల, జూన్23,ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న విత్తన మేళాను మంగళవారం గార్ల రైతువేదికలో సర్పంచ్ పార్వతి ప్రారంభించారు. విత్తన మేళా ద్వారా రైతులకు నాణ్యమైన విత్తనాలు, పప్పుధాన్యాలు, ఆధునిక ఎరువుల వినియోగంపై అవగాహన, నానో డిఏపి వాడకం వలన ప్రయోజనాలు, పంట మార్పిడి వలన లాభాలను వివరించినట్లు తెలిపారు. పంట సాగులో రైతులు వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తల సలహాలను పాటించాలని సూచించారు. రైతులు విత్తనమేళాను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆయా గ్రామాల సర్పంచ్‌లు, రైతులు పాల్గొన్నారు.



## ఎస్సై ప్రశాంత్‌బాబును సన్మానించిన లంబాడ జేఏసీ నాయకులు

బయ్యారం, జూన్23,ప్రభాతవార్త:



బయ్యారం పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా ప్రశాంత్‌బాబు బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మగళవారం లంబాడ జెఏసి నాయకులు మర్యాదపూర్వకంగా కలసి ఎస్సైని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలంలో గిరిజనులు, గిరిజనేతరులు కలిసిమెలిసి ఉండాలని, శాంతిభద్రతలకు సహకరించాలని, మద్యం సేవించి వాహనాలు నడుపకూడదని గ్రామాల్లో ఎవరైనా అనుమానాస్పదంగా తిరుగుతే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఎస్సైని కలసిన వారిలో సేవాలాల్ సేన రాష్ట్ర ప్రచార కార్యదర్శి భూక్య రవినాయక్, జర్పుల శ్రీనునాయక్, సర్పంచ్ దేవోజీనాయక్, రవి, శ్రీకాంత్, నరేష్, చిరంజీవి, లక్ష్మణ్, నాగ, అరుణ్ తదితరులు ఉన్నారు.

## ఎన్నికల ప్రత్యేక సవరణపై అవగాహన

చిన్నగూడూరు, జూన్23,ప్రభాతవార్త:



చిన్నగూడూరు మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం తహశీల్దారు కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రత్యేక సవరణపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణలో కొత్తగా ఓటరు నమోదు చేసుకోవడం, పేరులో మార్పులు, చేర్పులు, తప్పులు సవరణ చేసుకునే అవకాశం, ప్రత్యేక సవరణకు సంబంధించి మార్గదర్శకాలు, విధివిధానాలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారులు, ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## మైనారిటీస్ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్

మహబూబాబాద్ టౌన్, జూన్23,ప్రభాతవార్త:

తెలంగాణ మైనారిటీస్ స్టడీ సర్కిల్, కెరీర్ కౌన్సిలింగ్ సెంటర్ ఆధ్వర్యంలో మైనార్టీ వర్గాలకు పోటీ పరీక్షల కోసం నాలుగు నెలల ఉచిత బేసిక్ ఫౌండేషన్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారిణి నాగలక్ష్మి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కోచింగ్ ద్వారా టిజిపిఎస్‌సి ద్వారా గ్రూప్1,2,3,4, ఎస్ఎస్‌సి సిజిఎల్, యుపిఎస్‌సి సివిల్ సర్వీసెస్, ఆర్ఆర్‌బి అసిస్టెంట్ లోకోపైలెట్, ఆర్ఆర్‌బి టెక్నీషియన్, తెలంగాణ పోలీస్ నియామకాలు, ఐబిపిఎస్ ఇతర పోటీ పరీక్షలకు ఈ శిక్షణ అందించడం జరుగుతుందన్నారు. డిగ్రీ పూర్తిచేసిన తెలంగాణ రాష్ట్రానికి చెందిన మైనార్టీలు ఈ నెల 25లోపు అర్హత కలిగిన సర్టిఫికెట్లతో హైద్రాబాద్‌లోని నాంపల్లి ఇందిరాప్రియదర్శిని ప్రాంగాణంలోని మైనార్టీ స్టడీ సర్కిల్ సెంటర్‌లో ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హులైన నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఇనుగుర్తిలో ఘనంగా డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్

### దేశ సమగ్రత కోసం ఆయన చేసిన త్యాగాలు చిరస్మరణీయం

### బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఒద్దిరాజు రాంచందర్ రావు

*ఇనుగుర్తి, జూన్ 23, ప్రభాతవార్త:*

భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు, జాతీయవాది డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా ఇనుగుర్తి మండల కేంద్రంలో మంగళవారం నాడు బలిదాన్ దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. బీజేపీ మండల అధ్యక్షులు దుంపల సందీప్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఒద్దిరాజు



రాంచందర్ రావు హాజరై స్తానిక నాయకులతో కలిసి ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఒకే దేశం ఒకే విధానం నినాదంతో దేశ సమగ్రత, కాశ్మీర్ ఏకీకరణ కోసం ఆయన చేసిన విశేష కృషిని కొనియాడారు. దేశంకోసం తాను చేసిన ప్రాణత్యాగాన్ని ఈ సందర్భంగా నాయకులు స్మరించుకున్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజేపీ జిల్లా నాయకులు పోలెపల్లి వెంకటేశ్వర్లు, కాల్సాని ప్రభాకర్ రెడ్డి, బైరు పటేల్ రవి, కాలేరు నేతాజీ, గాయపు సురేందర్ రెడ్డి, వల్లంల రాజేందర్, కుల్ల వెంకన్న, ఇస్లావత్ నరేష్, ఇస్లావత్ రమేష్, మాలోత్ కిషన్, మునిగంటి యాకయ్య, వాంకుడోత్ ప్రకాష్, అనుమాండ్ల యాకూబ్ రెడ్డి, భూక్య రాజ్ కుమార్, కామినేని బాలరాజు, బానోత్ బాలు, లావుడ్యా బాలు నాయక్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీతరాంపురం రికార్డులు స్వాధీనం

*నెల్లికుదురు జూన్ 23 ప్రభాతవార్త :*

మండలం లోని సీతరాంపురం గ్రామంలో పనులు పూర్తి చేయకుండా రూ.4.17లక్షల గ్రామ పంచాయతీ నిధులు దుర్వినియోగం చేసారని ఆ



గ్రామ మాజీ సర్పంచ్ బొడ్గం సోమేశ్వరి చంద్రారెడ్డి జిల్లా గ్రీవెన్స్ లో జిల్లా కలెక్టర్ కు ఇటీవల పిర్యాదు చేసిన నేపథ్యంలో మంగళవారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తొర్రూర్ డిఎల్పిఓ ఆర్ పుల్లారావు గ్రామంలో విచారణ జరిపారు నిధుల విడుదలకు సంబందించిన ఎంబి లను, రికార్డులను స్వాధీన పరుచుకున్నారు ఈ సందర్భంగా డిఎల్పిఓ మాట్లాడుతూ గ్రామంలో వివాదానికి కారణమైన రికార్డులు స్వాధీన పరుచుకున్నామని విచారణ జరిపి నివేదికను ఏసిఎల్బి కి నివేదిస్తామని తెలిపారు ఈ సందర్భంగా వారి వెంట సర్పంచ్ భాస్కర్, పంచాయతీ కార్యదర్శిలు పరమేష్, మద్ది వినోద్, గ్రామస్తులు ఉన్నారు

## ధ్వంసం ఐన రోడ్డు పట్టించుకోని అధికారులు వాహనదారుల ఇక్కట్లు

*నెల్లికుదురు జూన్ 23 ప్రభాతవార్త :*

ఇనుగుర్తి మండలం చిన్ననాగారం గ్రామం మీదుగా మండలంలోని సీతరాంపురం గ్రామం కు వెళ్ళు బి టి రోడ్డు నాగారం గ్రామ చివర కోతకు గురవడమే కాకుండా ధ్వంసమై అద్వాన్నంగా తయారైంది దీంతో గ్రామస్తులు, వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు రాత్రి సమయంలో ఈరోడ్డు గుండా ప్రయాణిచాలంటే ఎక్కడ ప్రమాదానికి గురవుతామో అని భయ భ్రాంతులకు గురవుతున్నారు రోడ్డు సగం వరకు కోతకు గురవటంవల్ల మిగిలిన రోడ్డు ఎప్పుడు కూలిపోతుందో తెలియడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు కనీసం సంబందిత అధికారులు హెచ్చరిక బోర్డులుసైతం ఏర్పాటు చేయటంలో నిరక్ష ్యం చేయటం తగదని పలువురు అభిప్రాయ పడుతున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతుపనులు చేపియ్యాలని వాహనదారులు గ్రామస్తులు, రైతులు కోరుతున్నారు



## గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

*నెల్లికుదురు జూన్ 23 ప్రభాత వార్త :*

మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, కళాశాల లో అధ్యాపక పోస్టులకు గెస్ట్ ఫ్యాకల్టీ పద్ధతిలో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి ఆంగోత్ రాందాస్, కేజీబీవీ




స్పెషల్ ఆఫీసర్ సుమలత తెలిపారు స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ కేజీబీవీ లో ఇంటర్మీడియట్ అగ్రికల్చర్ క్రాప్ట్ ప్రోడక్ట్ కోర్సులో పిజి సిఆర్టి ఇంగ్లీష్ పిజి సిఆర్టి అగ్రికల్చర్ పోస్టులకు అర్హులైన వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు ఇంగ్లీష్ పోస్టులకు ఎంఏ ఇంగ్లీష్ బీఈడీ టెట్ అర్హత కలిగి ఉండాలని, అగ్రికల్చర్ పోస్ట్ కు ఎంఎస్ సి అగ్రికల్చర్ బీఎస్సీ అగ్రికల్చర్ విద్యా అర్హతలను కలిగి ఉండాలని తెలిపారు. మహిళా అభ్యర్థులు మాత్రమే దరఖాస్తుకు అర్హులని పేర్కొన్నారు. ఎంపికైన వారిని కేవలం గెస్ట్ ప్రాతిపదికన తీసుకోవడం జరుగుతుందని తెలిపారు . అర్హులైన వారు ఈనెల 26 సాయంత్రం 4 గంటల వరకు సంబంధిత దరఖాస్తు ఫారంలను కస్తూరిబా బాలికల గాంధీ విద్యాలయం లో సమర్పించాలని తెలిపారు.

## మండలంలో విత్తన మేళా ప్రారంభం

*నెల్లికుదురు జూన్23 ప్రభాతవార్త :*

మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 23 నుండి 30 వరకు ప్రత్యేక విత్తన మేళా నిర్వహించబడుతుంది అని మండల వ్యవసాయ అధికారి బి మహేందర్, స్థానిక సర్పంచ్ పులి వెంకన్న రైతులకు తెలిపారు మంగళవారం వారు మాట్లాడుతూ క్రింది రైతు వేదికలలో ఏర్పాటు చేసిన రైతు మేళా ప్రత్యేక కౌంటర్ల ద్వారా కొనసాగుతుందన్నారు ఆలేరు ,నెల్లికుదురు,చిన్ననాగారం రైతు వేదికలలో ఈ విత్తన మేళాలో ప్రభుత్వం బోనస్ అందిస్తున్న సన్న రకాల వరి విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంటాయని తెలిపారు కె ఎన్ ఎం 1638కె ఎన్ ఎం 7715 ఆర్ ఎన్ ఆర్ 15048 హెచ్ ఎం టీ సోనా,జై శ్రీరామ్, డబ్ల్యూ జిఎల్44బి పి టీ 5204,సన్న రకాల వరి సాగు చేసే రైతులకు ప్రభుత్వం ప్రత్యేక బోనస్ అందిస్తున్నందున, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విత్తనాలను కొనుగోలు చేసి సాగు చేయాలని కోరారుఈ కార్యక్రమంలో ఏఈఓ సుమలత, వార్డు సభ్యులు రైతులు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## సర్‌పై అప్రమత్తంగా ఉండాలి

### ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్

*జూన్ 23, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

సర్ పై బి ఎల్ ఏ లు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం మాజీ చీఫ్ విప్ హనుమకొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. వరంగల్ పశ్చిమ పరిధిలోని 7 డివిజన్ల పరిధిలోని బీఎల్ఏల సమావేశాన్ని మంగళవారం రోజున బాలసముద్రంలోని భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ... జూన్ 25




నుంచి ఎస్ఐఆర్ ప్రక్రియ మొదలుకాబోతోందని అన్నారు. సర్‌పై అప్రమత్తంగా ఉండాలని, నియోజకవర్గ పరిధిలోని డివిజన్ స్థాయిలోని బూత్‌ల వారీగా బీఎల్‌ఏలు అందరు వారివారి పోలింగ్ బూత్ పరిధిలో క్షేత్ర స్థాయిలో తిరగాలని సూచించారు. ఓటర్‌ను ప్రత్యక్షంగా కలుస్తూ... ఓటర్ మ్యాపింగ్ చేయించాలని తెలిపారు. సర్ ప్రక్రియపై అప్రమత్తంగా ఉంటూ.. ఓటరు నమోదుకు, ఓటరు ఓటును కాపాడే బాధ్యతను తీసుకోవాలని అన్నారు. బీఎల్‌వోలతో కలిసి పని చేస్తూ... ప్రతీ ఓటరును కలవాలని సూచించారు. నా బూత్ నా బాధ్యత అన్న నినాదంతో పని చేయాలని తెలిపారు. పార్టీ కోసం నిబద్ధత పని చేసేవారికి తప్పకుండా అవకాశాలు వస్తామని భరోసానిచ్చారు. కష్టకాలంలో పార్టీకి కార్యకర్తలకు తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని నాయకులకు సూచించారు. ప్రజా సమస్య పరిష్కారమే ఎజెండాగా పని చేయాలని అన్నారు. ప్రజలను ఇబ్బందిపెడుతున్న పాలక పక్షాన్ని ఎండగట్టేందుకు కలిసి పోరాడుదామని పిలుపునిచ్చారు. కక్షపూరిత రాజకీయాలను సైతం ధైర్యం, న్యాయస్థానాల పరిధిలో ఎదుర్కొందామని అన్నారు. కాంగ్రెస్ మోసాలను ప్రజలకు వివరిస్తూ... పార్టీగా, నాయకులుగా ప్రజలకు అండగా ఉందామని తెలిపారురానున్న రోజుల్లో పార్టీ బలోపేతంలో భాగంగా సభ్యత్వ నమోదు చేపట్టనున్నారు. నిజాయితీగా, నిబద్ధతతో పార్టీ కోసం పని చేస్తున్నవారిని పార్టీ గుర్తించి పార్టీ పదవులు సైతం వస్తామని అన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వాన్ని సంఖ్యగా కాకుండా బలమైన పార్టీ పునాది కోసం చేపడదామని పిలుపునిచ్చారు. పార్టీని అంటిపెట్టుకొని ఉన్నవారిని తాను, పార్టీ కచ్చితంగా గుర్తుపెట్టుకుంటుందని స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో కార్యకర్తలు, నాయకుల అభీష్టం మేరకే పార్టీ తాను నడుచుకుంటానని అన్నారు.

## మాదక ద్రవ్యాల నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన

*దామెర, జూన్ 23: ప్రభాత వార్త*

అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం2026 సందర్భంగా ఈగిల్ ఫోర్స్ తెలంగాణ ఆధ్వర్యంలో దామెర మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించేందుకు స్పోర్ట్స్ మీట్‌ను మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల రూరల్ సీఐ సుధాకర్ రెడ్డి, దామెర ఎంపీడీఓ కల్పన , దామెర ఎస్సై కొంక అశోక్ ,దామెర హైస్కూల్ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ శ్రీలత, ఫిజికల్ డైరెక్టర్ దేవేందర్, పీఈటీలు లక్ష్మీనారాయణ ఇతర ఉపాధ్యాయులు హాజరై విద్యార్థులకు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, క్రీడల ద్వారా ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. అనంతరం నిర్వహించిన టోర్నమెంట్‌లో ప్రథమ బహుమతిని టీజీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ పాఠశాల విద్యార్థులు, ద్వితీయ బహుమతిని కేఎస్‌ఆర్ పాఠశాల విద్యార్థులు కైవసం చేసుకున్నారు. విజేతలకు అతిథులు అభినందనలు తెలియజేసి బహుమతులు అందజేశారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది.

## ఎన్‌సీసీ క్యాడెట్లకు ఘనవిజయం

*ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 23 (ప్రభాతవార్త :*

వరంగల్‌లోని పీటీసీ మామునూర్‌లో 8(టి) గర్ల్స్ బెటాలియన్ ఆధ్వర్యంలో 13నుండి 22వరకు నిర్వహించిన సంయుక్త వార్షిక శిక్షణశిబిరం (క్యాట్‌సీ-11)లో యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల 8(టి)గర్ల్స్ యూనిట్‌కు చెందిన 37మంది ఎన్‌సీసీ క్యాడెట్లు సీటీఓ డా.నహేద



పర్వీన్ నాయకత్వంలో పాల్గొన్నారు. శిబిరంలో నిర్వహించిన వివిధ పోటీలలో కళాశాలక్యాడెట్లు విశేష ప్రతిభ కనబరిచారు. వాలీబాల్, 400మీటర్ల రిలేరేసు, వక్తృత్వం, నినాదరచన, గానం, నృత్యపోటీలలో ప్రథమ బహుమతులు సాధించారు. అలాగే క్విజ్‌పోటీలో తృతీయబహుమతిని కైవసం చేసుకొని కళాశాలకు గౌరవం తీసుకొచ్చారు. విజేతలకు శిబిర కమాండెంట్ లెఫ్టినెంట్ కల్నల్ డి.వి.సంతోష్ మెహర్, సీనియర్ జేసీఓ సుబేదార్, సంజయ్‌కుమార్, రాణా షీల్డ్‌లు, పతకాలు ప్రధానం చేసి అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.జ్యోతి, వైస్ ప్రిన్సిపాల్ ఎస్.ఎం.రెహమాన్ విజేత క్యాడెట్లను, సీటీఓ డా.నహేద్ పర్వీన్‌ను అభినందించారు.

## ఫార్మసి కాలేజీని సందర్శించిన పూర్వవిద్యార్థి

*ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 23 (ప్రభాతవార్త :*

ఎన్ఆర్ఐ కాకతీయ యూనివర్సిటీ ఫార్మసీ కళాశాలను సందర్శించిన యుఎస్ఏ ఎన్ఆర్ఐ పూర్వవిద్యార్థి ఆకుల రాధాకృష్ణ, తనూజలను ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య కృష్ణవేణి, ఆచార్య గాదెసమ్మయ్య, ఆచార్య మంద సారంగపాణి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆకుల రాధాకృష్ణ మాట్లాడుతూ కేయూ ఫార్మసీ కళాశాలలో విద్యాభ్యాసాన్ని



పూర్తిచేసిన రోజులను జ్ఞాపకంచేసుకొని తరగతి గదులను, ప్రయోగశాలలను సందర్శించి వాళ్లకు చదువుచెప్పిన గురువులను గుర్తు చేసుకున్నారు. తన అనుభవాలను గుర్తుచేస్తూ ప్రతి విద్యార్థిని ప్రేరేపిస్తూ, పేబ్యాక్ టుది సొసైటీకి ఉపయోగపడాలని విద్యార్థిని, విద్యార్థులకు తెలిపారు. నావంతు కృషి నేను చేస్తానన్నారు. ఈ కళాశాలలో చదివిన విద్యార్థిని, విద్యార్థులకు అమెరికాలో అత్యున్నత ప్రాధాన్యత ఇస్తారని, ఈకళాశాల నుండి ఉత్తీర్ణత పొందిన వారు 50శాతం వరకు యూ.ఎస్.ఎఫ్.డి.ఏలో పనిచేస్తున్నారని, సొంతఫార్మసీ స్టోర్లు, ఫార్మ ఇండస్ట్రీలు స్థాపించారని, మీరు పూర్వవిద్యార్థులను ఆదర్శంగా తీసుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని, ఏదైనా సహాయం కావాలంటే నేనుచేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఫార్మసి కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత తెలంగాణ లక్ష్యంగా కమలాపూర్‌లో అవగాహన ర్యాలీ

*కమలాపూర్: (ప్రభాత వార్త.*

"డ్రగ్స్ రహిత తెలంగాణ" కార్యక్రమంలో భాగంగా మంగళవారం కమలాపూర్‌లో విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. గూడూరులోని ఎంజేపీ పాఠశాల విద్యార్థులు కమలాపూర్ గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించి, మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాల గురించి ప్రజలకు వివరించారు. ర్యాలీలో విద్యార్థులు"డ్రగ్స్ వద్దు – జీవితం ముద్దు", "యువత భవిష్యత్తును కాపాడుకుందాం" వంటి నినాదాలతో హోరెత్తించారు.ఈ కార్యక్రమంలో కమలాపూర్ ఎస్ఐ వి. దిలీప్, పోలీస్ సిబ్బంది పాల్గొని విద్యార్థులకు భరోసా ఇచ్చారు. యువతను చెడు వ్యసనాల నుంచి దూరంగా ఉంచేందుకు ఇలాంటి కార్యక్రమాలు అవసరమని ఎస్ఐ అన్నారు. కార్యక్రమంలో కమలాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్, కూడా పాల్గొని విద్యార్థుల ప్రయత్నాన్ని అభినందించారు.

## యూరియా గురించి ఆందోళన వద్దు విత్తనమేళా ప్రారంభించిన ఎమ్మెల్యే

*గూడూరు, జూన్ 23, (ప్రభాతవార్త*

ఈ వర్షాకాలం సీజన్‌లో పంటల సాగుకు అవసరమైన యూరియా నిల్వలు రాష్ట్రంలో అందుబాటులో ఉన్నాయని, రైతులు యూరియా గురించి ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అయితే క్రిస్టల్ యూరియాతో పాటు నానో యూరియా వాడకాన్ని కూడా పెంచే దిశగా రైతులు పూర్తి స్థాయిలో ప్రయత్నించాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య



మురళీనాయక్ అన్నారు. గూడూరు శివారు వడ్డెరగూడెం రైతువేదికలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విత్తన మేళాను మంగళవారం ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. మేళాకు సంబంధించి రైతు వేదికలో 8 స్టాల్స్ ఏర్పాటు చేయగా వాటన్నింటిని పరిశీలించిన ఎమ్మెల్యే స్టాల్స్‌లో విత్తనాలు ఖరీదు చేసిన రైతులకు వాటిని అందజేసారు. ప్రదర్శన కోసం పెట్టిన పురుగుమందులు పిచికారి చేసేందుకు ఉపయోగించే డ్రోన్‌ను కూడా పరిశీలించిన ఎమ్మెల్యే దాని వినియోగం గురించి తెలుసుకున్నారు. రైతులు అందుబాటులో ఉన్న సాంకేతికతను అందిపుచ్చుకొని అభివృద్ధిని సాధించాలని వ్యవసాయాధికారులు డ్రోన్ వినియోగంపై రైతులకు అవగాహన కలిగించాలని సూచించారు. ప్రభుత్వం పంపిణీ చేస్తున్న నాణ్యమైన విత్తనాలను మాత్రమే రైతులు కొనుగోలు చేయాలని, ప్రభుత్వం నిర్ధేశించిన ఏడు రకాల సన్న ధాన్యం వంగడాలను మాత్రమే సాగు చేయాలని, నాణ్యతలేని విత్తనాల జోలికి వెళ్లవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి స్వర్ణవిజయచంద్ర, ఏడిఏ శ్రీనివాస్, డిసిఓ విజయకుమారి, డిఎస్‌హెచ్ఓ మరియన్న, ఎంపిడిఓ సత్యనారాయణ, ఎఓ మాలిక్, ఏఈఓలు, కాంగ్రెస్‌పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా మండలంలోని భూపతిపేట రైతువేదికలో కూడా మంగళవారం విత్తనమేళా ప్రారంభించారు.

## కాంప్లెక్స్ ఎరువుల ధరలు తగ్గించాలి

*గూడూరు, జూన్ 23, (ప్రభాతవార్త*

కేంద్ర ప్రభుత్వం పెంచిన కాంప్లెక్స్ ఎరువుల ధరలను వెంటనే తగ్గించాలని ఎంసిపిఐయు కేంద్రకమిటీ సభ్యుడు గోనె కుమారస్వామి డిమాండ్ చేసారు. గూడూరులో మంగళవారం జరిగిన ఆ పార్టీ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంప్లెక్స్ ఎరువుల ధరలు తగ్గించడంతో పాటు యూరియా కొరత లేకుండా రాష్ట్రంలో రైతులకు యూరియా సరఫరా చేయాలని అన్నారు. ఒక ఎకరానికి రెండు బస్తాల యూరియా నిబంధనను ఎత్తివేయాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాలలో పేదలు వేసుకున్న గుడిసెలను తొలిగిస్తున్న ప్రభుత్వం వారికి నిలువ నీడ లేకుండా చేస్తున్నారన్నారు. పేద ప్రజలకు ఇంటి స్థలాలు ఇచ్చి ఇండ్లు కట్టించి ఇవ్వాలన్నారు. ప్రభుత్వం రైతులకు ఏడు రకాల సన్నధాన్యానికి మాత్రమే బోనస్ ఇస్తామని ప్రకటించడం సరైందికాదన్నారు. రైతు పండించిన ప్రతి పంటకు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శులు కంచ వెంకన్న, నూకల ఉపేందర్, బండెల వీరస్వామి, కటకం బుచ్చిరామయ్య, వీరేష్, రమేష్, నర్సింహారెడ్డి పాల్గొన్నారు.







## కరెంట్ షాక్ తో వ్యక్తి మృతి

*గంగారం జూన్ 23,(ప్రభాతవార్త*

కరెంట్ షాక్ తో మృతి చెందిన సంఘటన గంగారం మండలం లోని మర్రిగూడెం గ్రామపంచాయతీ పుల్సా వారిగుంపులో చోటు చేసుకుంది, గంగారం ఎస్ ఐ,కోటేశ్వరరావు తెలిపిన వివరాలు ప్రకారం,మృతుడు ఈసం సంజీవరావు, (38)మంగళవారం ఉదయం ఇంటి ఆవరణలో బట్టలు ఆరేయాడానికి తీగను ఏర్పాటు చేస్తున్న క్రమం లో పక్కనే ఉన్న విద్యుత్ తీగకు తగిలి ప్రమాదవశాత్తు విద్యుత్ ఘతకాని కి గురై పడి పోవడం తో వెంటనే 108లో ఆసుపత్రి కి తరలిస్తుండగా మార్గం మధ్యలోనే మృతి చెందాడు,సమాచారం అందుకున్న,ఎస్ ఐ సంఘటన స్థలాన్ని పరిశీలించి మృతుదేహాన్ని పోస్ట్ మార్టంకు తరలించారు, కుటుంబ సభ్యులు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు మృతుడికి భార్య ఇద్దరు కుమారు లు ఉన్నారు, మృతుడి తండ్రిబుచ్చిరాములు మరణించి పది రోజులు గడవకముందే కొడుకు మృతి చెందడం ఆ గ్రామం లో పలువురిని కంటతడి పెట్టించింది దినితో మర్రిగూడెం పుల్సాం వారి గుంపులో విషాదఛాయలు అములుకున్నాయ్



## కల్వల పాఠశాలల ఆకస్మిక తనిఖీ..

### విద్యా ప్రమాణాలపై డీఈఓ ప్రత్యేక దృష్టి...

*కేసముద్రం జూన్ 23......*

మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) ఏ. సత్యనారాయణమూర్తి మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కల్వలతో పాటు ప్రాథమిక పాఠశాలను సందర్శించి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు బోధిస్తున్న ఉపాధ్యాయుల పనితీరు, బోధనా విధానాన్ని స్వయంగా తరగతి గదుల్లో విద్యార్థుల మధ్య కూర్చొని పరిశీలించారు. విద్యార్థులతో ఇంగ్లీషులో సంభాషిస్తూ ప్రశ్నలు అడిగి వారి ప్రతిభ, అవగాహన స్థాయిని తెలుసుకున్నారు. చిన్నారులకు ప్రాథమిక విద్యను సులభంగా అర్థమయ్యే విధంగా నాణ్యమైన బోధన అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు.అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన డీఈఓ ఉపాధ్యాయుల బోధనా తీరును పరిశీలించి, పదో తరగతి విద్యార్థులకు పరీక్షల సన్నాహకంపై పలు సూచనలు, సలహాలు అందజేశారు.తదుపరి డీఈఓతో పాటు కేసముద్రం మార్కెట్ కమిటీ చైర్మన్ గంటా సంజీవరెడ్డి విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి ఆహార నాణ్యతను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ డైరెక్టర్ రావుల మురళి, అంబటి మహేందర్ రెడ్డి, ఉన్నత పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు ఆర్. ఏకాంబరం, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కల్లెం వీరారెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ కొప్పుల శంకర్, వి. నాగేందర్, బేతి సత్యనారాయణ, సీఆర్పీ ఉదయ్ తదితరులు పాల్గొన్నారు..



# రాష్ట్రమంతా సీడ్ మేళా..పలిమెలలో నో మేళా!

**పట్టించుకోని**

**అధికారులు ప్రజాప్రతినిధులు**

**పలిమెల,జూన్ 23,ప్రభాత వార్త:**

రాష్ట్రవ్యాప్తంగా వానాకాలం పంటల సాగు కోసం ప్రభుత్వం అట్టహాసంగా సీడ్ మేళాలను నిర్వహిస్తుంటే, పలిమెల మండలంలో మాత్రం రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. మండలంలో ఎలాంటి సీడ్ మేళా నిర్వహించకపోవడంతో రైతన్నలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విత్తనాల పంపిణీకి అత్యంత కీలకమైన రైతు వేదిక వ్యవస్థ పలిమెలలో కనీస స్థాయిలో కూడా అందుబాటులో లేకపోవడమే ఈ దుస్థితికి కారణం.

**కారణం వెల్లడించిన వ్యవసాయాధికారులు....**

మండలంలో రైతు వేదిక భవనం, అవసరమైన మౌలిక సదుపాయాలు సరిగా లేకపోవడం వల్లే ఇక్కడ సీడ్ మేళా



నిర్వహించలేకపోయామని సంబంధిత వ్యవసాయ అధికారులు బహిరంగంగానే చెప్పడం గమనార్హం. ప్రభుత్వం వ్యవసాయాన్ని పండుగ చేస్తామని చెబుతున్నా, క్షేత్రస్థాయిలో ఇలాంటి లోపాల వల్ల ఆ ఫలాలు అర్హులకు చేరడం లేదు.

**పక్క మండలానికి పరుగులు.....**

స్థానికంగా విత్తనాలు దొరక్కపోవడంతో పలిమెల మండల రైతులు పక్కనే ఉన్న మహాదేవపూర్ మండలంలోని రైతు వేదిక వద్దకు వెళ్లాల్సిన దయనీయ పరిస్థితి నెలకొంది. సమయం, డబ్బు వృథా చేసుకుని కిలోమీటర్ల మేర ప్రయాణించి, అక్కడ క్యూ లైన్లలో నిలబడి విత్తనాలు తెచ్చుకోవాల్సి వస్తోందని రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సొంత మండలంలో సౌకర్యాలు లేకపోవడంపై మండిపడుతున్నారు.

**మరిచిపోయిన ప్రజాప్రతినిధులు**

అసలు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఖిపలిమెలఖి అనే మండలం ఒకటుందనే విషయాన్ని ఇక్కడి అధికారులు, ప్రజా ప్రతినిధులు పూర్తిగా మరిచిపోయినట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే కనిపించే నాయకులు, రైతుల కష్టాలను పట్టించుకోవడం లేదని విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్ స్పందించి పలిమెల మండలంలో తక్షణమే ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో సీడ్ మేళా నిర్వహించాలని, అలాగే రైతు వేదిక సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని మండల రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# ఎస్ఐఆర్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**అర్హత కలిగిన ప్రతి పౌరుడు ఓటరు**

**జాబితాలో నమోదు కావాలి**

**ఈనెల 25 నుంచి వచ్చే నెల 24 వరకు**

**బీఎల్వోల ఇంటింటి సర్వే**

**అక్టోబర్ 1న తుది ఓటరు జాబితా ప్రచురణ**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**వరంగల్ సిటి జూన్23 ప్రభాతవార్త**

ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి పౌరుడు తప్పనిసరిగా ఓటరు జాబితాలో నమోదు కావాలని సూచించారు. ఈనెల 25 నుంచి వచ్చే నెల 24 వరకు బూత్ లెవల్ అధికారులు (బీఎల్వోలు) ఇంటింటి సర్వే నిర్వహిస్తారని తెలిపారు. జూలై 31న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురిస్తామని, జూలై 31 నుంచి ఆగస్టు 30 వరకు క్లెయిమ్స్, అభ్యంతరాలు స్వీకరిస్తామని అన్నారు. జూలై 31 నుంచి సెప్టెంబర్ 28 వరకు నోటీసుల జారీ, క్లెయిమ్స్, అభ్యంతరాల పరిశీలన, పరిష్కార ప్రక్రియ కొనసాగుతుందని, అక్టోబర్ 1న తుది ఓటరు జాబితా ప్రచురించనున్నట్లు వివరించారు. వరంగల్ జిల్లాలోని నర్సంపేట, వర్ధన్నపేట, వరంగల్



తూర్పు నియోజకవర్గాల పరిధిలో మొత్తం 799 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. ఎస్ఐఆర్ కార్యక్రమ నిర్వహణలో బీఎల్వోలతో పాటు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల బీఎల్ఏలు కూడా సమన్వయంతో పనిచేస్తారని



చెప్పారు. ఓటరు జాబితాను సమగ్రంగా పరిశీలించి అర్హులైన ప్రతి పౌరుడి పేరును నమోదు చేయడం, అనర్హుల పేర్లను తొలగించడం, అవసరమైన సవరణలు చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు. బీఎల్వోలు ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలను ధ్రువీకరించడం, కొత్తగా అర్హులైన ఓటర్లను గుర్తించడం, మరణించిన లేదా శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు తరలివెళ్లిన వారి వివరాలు నమోదు చేయడం జరుగుతుంది. ప్రస్తుతం ఓటర్లను వెరిఫై చేయడం జరుగుతుంది. దీని కోసం ప్రతి ఇంటికి ముందుగా ముద్రించిన ఎన్యుమరేషన్ ఫారాలను రెండు ప్రతులుగా అందజేసి, వాటిని ఎలా పూరించాలో మార్గనిర్దేశం చేస్తారని తెలిపారు. ఒకే వ్యక్తి పేరు ఒకటి కంటే ఎక్కువ ప్రాంతాల్లో నమోదైన ద్వంద్వ ఓటర్లను గుర్తించి, ఎన్నికల సంఘం నిబంధనల మేరకు విచారణ అనంతరం తగిన చర్యలు తీసుకుంటామన్నారు. బిఎల్వోలు ప్రతి ఇంటిని, తాళం వేసి ఉన్న సందర్భాల్లో అట్టి ఇంటిని మూడు సార్లు సందర్శిస్తారు అని అన్నారు. ఎస్ఐఆర్ కార్యక్రమం విజయవంతానికి ప్రజలు, రాజకీయ పార్టీలు, మీడియా ప్రతినిధులు సహకరించాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ బి. సంధ్యారాణి, జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, వరంగల్ ఆర్డీవో సుమ, నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, జిల్లా పౌర సంబంధాల అధికారి బి. ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.

# నేడు స్వీప్ కార్యక్రమాల కింద 2కే రన్

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**



ప్రత్యేక సవరణ కార్యక్రమం 2026లో భాగంగా ఓటరు అవగాహన పెంపొందించేందుకు స్వీప్ కార్యక్రమాల కింద 2కే రన్ నిర్వహించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ తెలిపారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 24న ఉదయం 7:30 గంటలకు ఇల్లందు క్లబ్ హౌస్ మంజూర్ నగర్ నుండి ఐడిఓసి కార్యాలయం వరకు స్వీప్ కార్యక్రమంలో భాగంగా 2కే రన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ఓటర్లలో ఎన్నికల ప్రక్రియపై అవగాహన పెంపొందించడం, ఓటు హక్కు వినియోగంపై చైతన్యం కల్పించడం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు వివిధ శాఖల జిల్లా అధికారులకు బాధ్యతలు కేటాయించినట్లు ఆయన తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో విధులను నిర్వర్తించి కార్యక్రమం విజయవంతం చేయాలని ఆయన సూచించారు. జిల్లాలోని యువత, విద్యార్థులు, ప్రభుత్వ ఉద్యోగులు మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ అవగాహన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా ఎన్నికల అధికారి సూచించారు.

# ట్రంపు పేరును పెట్టడం సిగ్గుచేటు

**ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్**

**వరంగల్ సిటి జూన్23 ప్రభాతవార్త**




ప్రపంచ అశాంతికి ధరల పెరుగుదలకు కారణభూతమైన అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ పేరును హైదరాబాదులోని అమెరికా కాన్సులేట్ అవెన్యూ ఆఫీస్ ప్రధాన రహదారికి నామకరణం చేస్తామని ప్రకటించడం సిగ్గుచేటని ఎం సి పి ఐ (యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. మంగళవారం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డోనాల్డ్ ట్రంప్ పేరును పెట్టడాన్ని నిరసిస్తూ వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ వద్ద ఆందోళన చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వానికి, ట్రంపుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పార్టీ నగర కార్యదర్శి మాలోతు సాగర్ అధ్యక్షతన ఆందోళనలో జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు పేరుకు ప్రజా ప్రయోజనాల కోసం పనిచేస్తున్నామని ప్రచార ఆర్భాటం చేస్తూ కార్పొరేట్ శక్తులకు వంత పాడుతున్నారని అన్నారు. తెలంగాణ మహానుభావుల పేర్లను ఎక్కడ నామకరణం చేయకుండా, దేశ ప్రజలకు హాని కలిగించే వాణిజ్య ఒప్పందాలు చేసుకుంటూ ట్రంప్ పేరును హైదరాబాదు మహానగరంలోని రోడ్డుకు పెడతామని చెప్పడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఇలాంటి పద్ధతులను మానుకొని రాష్ట్ర దేశ చరిత్రను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సింగతి సాంబయ్య, నర్రా ప్రతాప్, ముక్కెర రామస్వామి, సుంచు జగదీశ్వర్, ఎగ్గని మల్లికార్జున్, అప్పనపురి నర్సయ్య, గణిపాక ఓదేలు, మాలి ప్రభాకర్, నలివెల రవి, బిట్ల సమ్మయ్య రాయినేని ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే కఠిన చర్యలు

**-జిల్లా కలెక్టర్ స్నేహాశబరీష్**

**మహబూబాబాద్ టౌన్,జూన్23,ప్రభాతవార్త:**

జిల్లాలో ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ స్నేహాశబరీష్ అన్నారు. మున్సిపాలిటి పరిధిలోని తెలంగాణ మోడల్ స్కూల్ సమీపంలోని 255సర్వే నెంబర్‌లో 12ఎకరాల 20గుంటల ప్రభుత్వ భూమిలో కొంతమంది గుడిసెలు వేసుకొని ఆక్రమించుకోగా ప్రభుత్వ నిబంధనల మేరకు అట్టి భూమిని స్వాధీనపర్చుకోవడం జరిగిందన్నారు. ఈ తరహా చర్యలకు పాల్పడితే రెవెన్యూ చట్టం ప్రకారం చర్యలు తప్పవన్నారు. ప్రభుత్వ భూములు, చెరువులు, నాళాల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ రెవెన్యూ, ల్యాండ్ సర్వే, పోలీస్, మున్సిపల్, పంచాయతీరాజ్ తదితర శాఖల భూముల పరిరక్షణ కోసం కమిటీ ఏర్పాటు చేసి చర్యలు తీసుకొనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు రాజేశ్వర్, మున్సిపల్ కమిషనర్ వినోద్ కుమార్, పోలీస్, రెవెన్యూ, మున్సిపల్ విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.